بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **7**

సంచిక : **35**

వార్షిక చందా 600/-రూ॥

**01 సెప్టెంబర్ 2022 క్రీ, శ. 02 సఫర్ 1444 హి,ఖ. 01 జహూర్ 1401 హి, శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قَالُوۡۤا اُوۡذِیۡنَا مِنۡ قَبۡلِ اَنۡ تَاۡتِیَنَا وَمِنۡۢ بَعۡدِ مَا جِئۡتَنَا ؕ قَالَ عَسٰی رَبُّکُمۡ اَنۡ یُّہۡلِکَ عَدُوَّکُمۡ وَیَسۡتَخۡلِفَکُمۡ فِی الۡاَرۡضِ فَیَنۡظُرَ کَیۡفَ تَعۡمَلُوۡنَ ﴿۱۳۰﴾

**అనువాదం:** మూసా తన జాతితో ఇట్లనెను. “ అల్లాహ్‌తో సహాయమును కోరుడు. సహనమును పాటించుము. నిశ్చయముగా దేశము అల్లాహ్‌దే. అతడు తమ దాసులలో కోరిన వానికి దానివారసునిగా చేయును. (ఉత్తమ) అంతం నిష్టాపరులదే అగుచుండును. **(ఆరాఫ్: 129).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

ఏం మాట్లాడిన దాని ఫలితము ఎలా ఉండును అని ముందుగా ఆలోచించి మాట్లాడవలెను. అలా మాట్లాడడానికి అల్లాహ్ తాలా అనుమతినిచ్చాడా? లేదా? అని కూడ చూసుకొవాలి. అలా ఆలోచించ కుండా ఏమి మాట్లాడకూడదు. అల్లరులకు, అలజడులకు కారణమయ్యే విధముగా మాట్లాడే బదులుగా మాట్లాడకుండా ఉండడం చాలా ఉత్తమం.

నోటి మాటల ద్వారానే మానవుడు నిష్టాపరతను కోల్పోతాడు. నోటి మాటల ద్వారనే గర్విస్తాడు. నోటి ద్వారనే ఫిర్ఔన్ లక్షణాలు అలవర్చుకుంటాడు. ఆ నోటి మాటల వలనే గోప్యముగా చేసిన సత్కార్యములు కూడ ప్రదర్శనకారి స్థితిలోకి పరివర్తనం చెందుతాయి. తొందరగా మాటలు జారుతుంటారు. హదీస్ షరీఫ్‌లో ఈ విధముగా గలదు. ఏ వ్యక్తి అయితే బొడ్డు క్రింద ఉన్న అవయవం మరియు నోటి దురుసుతనం నుండి తనను తాను కాపాడుకుంటాడో అతని స్వర్గప్రాప్తికి నేను పూచికత్తునిస్తాను. హరామ్ పనుల కంటే ఎక్కువగా నోటి దురుసుయే నష్టాన్ని చేకూర్చుతుంది. అంతమాత్రాన హరామ్ పనులు మంచివే అని ఎవరు కూడ భావించకూడదు. ఒకవేళ ఎవరైన ఇలా భావించినచో అది తప్పిదమైన భావన అగును. నా ఉద్దేశమేమనగా ఎవరైన ప్రాణపాయ స్థితిలో ఉన్నప్పుడు ఒకవేళ పంది మాంసంను తిన్నచో అది వేరొక విషయం. కాని దీనిని ఆధారముగా చేసుకొని ఎవరైన పంది మాంసంను తినవచ్చునని ఫత్వా జారి చేసినచో అతడు ఇస్లాం నుండి దూరమైనట్లే. ఎందుకనగా అతడు అల్లాహ్ తాలా నిషేదించిన దానిని ధర్మబద్ధమైనదని ప్రకటిస్తున్నాడు. మొత్తానికి దీని ద్వారా తెలిసినదేమనగా నోటి దురుసు చాలా భయంకరమైన పరిణామాలను సృష్టిస్తుంది. అందుకే నిష్టాపరులు తమ నోటిని చాలా అదుపులో పెట్టుకోవలెను. నిష్టాపరతకు భిన్నమైన ఏ మాటను కూడ అతడు తన నోటి నుండి ఉచ్చరించకూడదు. కావున మీరు కూడ మీ నోటిని అదుపు చేసుకోండి. అంతేగాని నోరు మిమ్ములను అదుపు చేయకూడదు. అర్థం పర్థం లేకుండా మాట్లాడకూడదు.

ఏం మాట్లాడిన దాని ఫలితము ఎలా ఉండును అని ముందుగా ఆలోచించి మాట్లాడవలెను. అలా మాట్లాడడానికి అల్లాహ్ తాలా అనుమతినిచ్చాడా? లేదా? చూసుకోవాలి. అలా ఆలోచించ కుండా ఏమి మాట్లాడకుము. అల్లరులకు, అలజడులకు కారణమయ్యే విధముగా మాట్లాడే బదులుగా మాట్లాడకుండా ఉండడం చాలా ఉత్తమం. కాని సత్యాన్ని మాట్లాడకుండా ఉండడం కూడ ఒక విశ్వాసి లక్షణం కాదు. ఆ సమయంలో ఎవరికి భయపడకుండా, ఎవరికి బెదరకుండా మాట్లాడే విధముగా మాట్లాడవలెను. చూడండి మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేయగానే తమవారు పరులు అందరు శత్రువులుగా మారినారు. కాని వారు (స) ఒక క్షణం కూడ ఎవరిని లెక్క చేయలేదు. చివరికి ప్రజల ఫిర్యాదులతో విసుగు చెందిన వారి (స) పిన్నాన అబూ తాలిబ్ కూడ హుజూర్ (స)ను నివారించిన కూడ నేను సత్యాన్ని ప్రకటించకుండా ఉండలేను, మీకు ఇష్టమైనచో నాకు సహకరించండి లేదా వదిలి వేయండి అని సమాధానం ఇచ్చారు. (మల్ఫూజాత్ 1, పుట382, ప్రచురణ ఖాదియాన్ 2018)

ఇక్కడ కుల్లి షైయిన్ అనగా ఆధ్యాత్మిక ప్రగతికి దొహదపడునట్టి సామాగ్రి మాత్రమే. ఒక వేళ ఎవరైన కొన్ని సమస్యలకు పరిష్కారం హదీస్‌లలో లభించునని ఎవరైన పలికినచో అందుకు సమాధానమేమనగా వాటికి సంబంధించిన విధానాలన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లోనే పేర్కొనబడ్డాయి.

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు అన్నహల్ అధ్యాయపు 90 వ సూక్తి వ యౌమ నబ్అసు ఫి కుల్లి ఉమ్మతిన్ షహీదన్ అలైహిం మ్మిన్ అన్‌ఫిసిహిం వ జిఇనా బిక షహీదన్ అలా హావులాఇ వ నజ్జల్‌నా అలైకల్ కితాబ తిబ్‌యానన్ ల్లికుల్లి షైయిన్ వ్వ హుదన్ వ్వ రహమతన్ వ్వ బుష్‌రా లిల్ ముస్లిమీన్ ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ఈ సూక్తిలో ఇంతకు ముందు ఉన్నటు వంటి సూక్తి యొక్క ఆంశాన్ని పూర్తి చేయడం జరిగింది. ఇలా తెల్పుచున్నాడు. ప్రవక్తలందరు తమ తమ ఆదర్శములను ప్రదర్శించిన సమయంలో నిన్ను కూడ వారిపై ఒక సాక్ష్యముగా ప్రవేశపెట్టబడును. మేము నిన్ను చూపుతూ మీలో ఇతడు కూడ ఒకరుగానే ఉన్నాడు కదా, మరి ఇతడు ఎందుకు అన్యారాధనలకు, దురాచారములకు అలవాటు పడలేదు. అల్లాహ్ తాలా యొక్క విధేయుడైన దాసుడిగా మారి ఇతరులకు మార్గదర్శకముగా ఎలా మారినాడు. ఈ కారణం చేతనే కదా అతనిపై దైవవాణి అవతరించినది. మీరు ఆ అనుగ్రహం నుండి దూరమైపోయారు. ఒక విధముగా చూసినచో దాని అవసరమే మీకు లేదని మీరు భావించుకున్నారు కదా? అని వారిని ప్రశ్నించెదము.

ఆ తరువాత దైవవాణి యొక్క శుభములను గూర్చి తెల్పుచూ ఇలా అన్నాడు. ఓ ముహమ్మద్ (స)! మేము మీపై ఆధ్యాత్మిక పరమైన అవసరాల వివరణలు గల ఒక గ్రంథాన్ని అవతరింపజేశాము. అందులో కరుణా మరియు మార్గదదర్శకము మార్గాలు ఉన్నాయి. అనగా నీకు మరియు నీ జాతి ప్రజలలో ఉన్న వ్యత్యాసం ఈ గ్రంథము వలనే ఏర్పడింది అని తెలుపడం జరిగింది.

ఇక్కడ కుల్లి షైయిన్ అనగా ప్రపంచపు అన్ని వస్తువులు అని అర్థం కాదు. ఈ గ్రంథముతో ముడిపడి యున్న వస్తువులే అని అర్థం. ఏ ఉపాధ్యాయుడైన తన విద్యార్థిని పుస్తకాలన్నింటిని తీసుకొని రమ్ము అని అన్నచో దాని అర్థం గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలన్నింటని తీసుకరమ్మని అర్థం కాదు. కేవలం అతనికి పనికి వచ్చే పుస్తకాలను తీసుకరమ్మని మాత్రమే అర్థం. అదే విధముగా ఇక్కడ కుల్లి షైయిన్ అనగా ఆధ్యాత్మిక ప్రగతికి దొహదపడునట్టి సామాగ్రి మాత్రమే. ఒక వేళ ఎవరైన కొన్ని సమస్యలకు పరిష్కారం హదీన్‌లలో లభించునని ఎవరైన పలికినచో అందుకు సమాధానమేమనగా వాటికి సంబంధించిన విధానాలన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లోనే పేర్కొనబడ్డాయి. అహదీన్‌లలో పేర్కొనబడిన విశ్లేషణలన్నియు కూడ ఖుర్ఆన్ కరీం యొక్క సూక్తుల విశ్లేషణలు మాత్రమే.

(తదుపరి సంచికలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2072) హజ్రత్ మఖ్దామ్ బిన్ మఅద్ది కరిబ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: మానవుడు స్వయముగా కష్టపడి సంపాదించుకున్న ఆస్థిని మించిన మరొక ఆస్థి లేదు. అల్లాహ్ తాలా యొక్క ప్రవక్త హజ్రత్ దావూద్ అలైహిస్సలాం స్వయముగా కష్టపడి సంపాదించుకొని భుజించేవారు.

(2077)దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: మీ కన్న ముందు గతించిన వారిలో ఒక వ్యక్తి ఆత్మను దేవదూతలు ఆహ్వానిస్తూ నీవు ఏమైన సత్కార్యములు చేశావా? అని అడుగగా ఆ వ్యక్తి ఆత్మ ఇలా సమాధానం ఇచ్చింది. నేను నవయువకులకు మీరు కష్టకాలాన్ని సహనంతో గడపండి, దాని పట్ల చింతించకండి అని బోధించేవాడిని. (హజ్రత్ హుజైఫా రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా ప్రవచించారు. ) దేవదూతలు కూడ ఆ వ్యక్తి ఆత్మను మన్నించారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. అతడు కష్టకాలాన్ని సహనంతో గడిపేవాడు. ఇబ్బందులలో ఉన్నవారికి అవకాశాన్ని ఇచ్చేవాడు.

(2078) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒక వ్యాపారస్థుడు ప్రజలకు వడ్డీలకు నగదు ఇచ్చేవాడు. ఎవరైన క్లిష్టపరిస్థితులలో ఉన్నచో వారిని క్షమించమని ఫలితముగా అల్లాహ్ తాలా కూడ తమను క్షమిస్తాడని తన వద్ద పనిచేసే యువకులకు సూచించేవాడు. కావున అల్లాహ్ తాలా కూడ అతనిని క్షమించాడు.

(బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి 4, ప్రచురణ 2008 ఖాదియాన్)

**ఈ సంచికలోని అంశాలు:**


1⇔ జుమా ప్రసంగం 08 జులై 2022 ............ 2వ పేజిలో.

2 ⇔ హుజూర్ అన్వర్ గారి పర్యటనల నివేదిక .........11వ పేజిలో.

3 ⇔ ప్రశ్నలకు హుజూర్ అన్వర్ గారి జవాబులు......7వ పేజిలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు కాలంలో తిరుగుబాటు దారులతో చేసిన యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో బెహ్‌రైన్‌లో 9వ యుద్ధంను గూర్చి ప్రస్తావించబడుచుండెను.

హుహాజిర్ రజి తబూక్ యుద్ధంలో పాల్గొనలేక పోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధం నుండి తిరిగి వచ్చినతరువాత వారి పట్ల కోపాన్ని ప్రదర్శించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో యమన్‌లోనే ముందుగా ధర్మభ్రష్టత ప్రారంభమైనది. జుల్ ఖీమార్ అబ్‌అల బిన్ కఅబ్ ఇందుకు కారణం. ఇతడే తరువాత కాలంలో అస్వద్ అన్సీ పేరుతో పిలువబడ్డాడు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 08 జులై 2022, (08 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు కాలంలో తిరుగుబాటు దారులతో చేసిన యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో 11వ యుద్ధంను గూర్చి ప్రస్తావించబడును. ఈ యుద్ధానికి ముహాజిర్ బిన్ అబూ ఉమయ్య రజి నాయకత్వం వహిస్తూ యమన్‌లో ఉన్నటు వంటి ధర్మభ్రష్టులకు వ్యతిరేకముగా పోరాడినారు. హజ్రత్ అబూబకర్ రజి ఒక జెండాను హజ్రత్ ముహాజిర్ బిన్ అబూ ఉమయ్యకు రజికు అందించి, అస్వద్ అన్సీ సైన్యంతో పోరాడమని, అబ్నాకు సహాయం అందించాలని ఆదేశించారు. వారితో ఖైస్ బిన్ మక్షూ మరియు యమన్‌కు చెందిన ఇతర తెగలవారు యుద్ధం చేస్తున్నారు. ఆ సమయంలో యమన్‌లో రెండు ప్రధాన తెగలుండెవి. ఒకరు అక్కడి నిజమైన వాస్తవ్యులు. వారు సబా మరియు హిమైర్ వంశాలకు చెందినవారు. మరొకరు ఫారిస్ సంతతికి చెందిన వంశీయులు. వారినే అబ్నా అని పిలుస్తారు. ఈ అబ్నా వంశీయులు యమన్‌లోనే అల్పసంఖ్యాక ఆధిపత్యం గలవారు. చాలా కాలం నుండి వీరు యమన్ చక్రవర్తి అయినా కిస్రా రాజ్యంలో భాగంగా వీరు ఉన్నారు. అందుకే ప్రభుత్వ పదువులలో ఎక్కువగా ఈ అబ్నా వంశీయులకే దక్కినాయి. మొత్తానికి మరల ఇలా వ్రాసారు: హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ముహాజిర్ కు అక్కడి నుండి త్వరగా బయలుదేరి హజర్ మౌత్‌లో ఉన్నటు వంటి కిందా తెగవారితో యుద్ధం చేయుము అని ఆదేశించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 257, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012) (హజ్రత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖలు రషీద్ అహ్మద్ ఫారూఖీ పుట 59, ప్రచురణ జావేద్ భట్ ప్రెస్)

హజర్ మౌత్ యమన్ నుండి తూర్పు దిశలో ఉన్నటు వంటి ఒక విశాలమైన ప్రాంతం. ఆ ప్రాంతంలో రెండు పదుల సంఖ్యలో నగరాలు గలవు. హజర్ మౌత్ మరియు సనాఅ నగరాల మధ్య 216 మైళ్ళ దూరం ఉన్నది.

(ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 311)(ఫ్రాంగ్ సీరత్ పుట 226, జవార్ అకాడమీ కరాచి)

కిందా అనేది యమన్‌కు చెందిన ఒక తెగ పేరు.

(ఫ్రాంగ్ సీరత్ పుట 248, జవార్ అకాడమీ కరాచి)

హజ్రత్ ముహాజిర్ రజి గారిని గూర్చి ఈ విధముగా లిఖించబడి యున్నది. వారి రజి పూర్తి పేరు ముహాజిర్ బిన్ అబూ ఉమయ్య బిన్ ముఘీర బిన్ అబ్దుల్లాహ్. హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్య ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ ఉమ్మే సల్మా రజి గారి సోదరుడు. వారు రజి బదర్ యుద్ధంలో అన్యారాధుల వైపుగా పాల్గొన్నాడు. ఆ రోజు వారి ఇద్దరి సోదరులు హష్షామ్ మరియు మస్ఊద్ లు హతమయ్యారు. వారి రజి అసలైన పేరు వలీద్ కాగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఆ పేరును మార్చినారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 265, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)(అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ సంపుటి 6, పుట 180, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హుహాజిర్ రజి తబూక్ యుద్ధంలో పాల్గొనలేక పోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధం నుండి తిరిగి వచ్చినతరువాత వారి పట్ల కోపాన్ని ప్రదర్శించారు. ఒకరోజు హజ్రత్ ఉమ్మే సల్మా రజి అ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తలకు సబ్బు రుద్దుతూ మీరు (స) నా సోదరుడి పట్ల కోపాన్ని ప్రదర్శించడం వలన నా మనస్సు బాగాలేదు అని విన్నవించుకున్నారు. ఆ తరువాత అ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోపం తగ్గిపోయిన తరువాత , ప్రేమా దృక్పథంలో ఉన్నప్పుడు హజ్రత్ ఉమ్మే సల్మా రజి తమ సేవకురాలికి ముహాజిర్‌ను పిలుచుకొని రమ్మని సైగ చేశారు. ఫలితముగా ఆ సేవకురాలు పిలుచుకొని వచ్చింది. ముహాజిర్ పదే పదే తన పొరపాటును మన్నించమని కోరగా చివరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మన్నించారు. ఆపై వారి పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. వారిని కిందా ప్రాంతంలో జకాత్ సేకరులుగా నియమించారు. కాని వారు అనారోగ్యానికి గురైనారు. కావున వారు రజి కిందాకు వెళ్ళలేక పోయారు. పైగా తన బాధ్యతలను తాత్కాలికముగా చేపట్టుమని హజ్రద్ జియాద్‌కు లేఖ వ్రాసారు. ఆ తరువాత వారు స్వస్థత పొందిన వెంటనే హజ్రత్ అబూబకర్ రజి వారి బాధ్యతలను వారికి అప్పగిస్తూ వారిని నజ్రాన్ నుండి యమన్ సరిహద్దుల వరకు అధికారిగా నియమించారు. వారికి యుద్ధం చేయు అధికారాన్ని కూడ కట్టబెట్టారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 300, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

జహ్హాక్ బిన్ ఫైరోజ్ ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో యమన్‌లోనే ముందుగా ధర్మభ్రష్టత ప్రారంభమైనది. జుల్ ఖీమార్ అబ్‌అల బిన్ కఅబ్ ఇందుకు కారణం. ఇతడే తరువాత కాలంలో అస్వద్ అన్సీ పేరుతో పిలువబడ్డాడు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 224, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

అస్వద్ అన్సీ యమన్‌కు చెందిన బనూ అన్స్ తెగకు చెందిన నాయకుడు. నల్లగా ఉండడం వలన అతనిని అస్వద్ అని పిలిచేవారు. (సీరత్ సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి రచయిత అబుల్ నసర్ అనువాదం పుట 570)

మరొక కథనములో అతని పేరు అబ్‌అలా బిన్ కఅబ్ గాకుండా అయి అలా బిన్ కాఅబ్ బిన్ ఔఫ్ అన్సీ అని పేర్కొనడం జరిగింది. అస్వద్ అన్సీకి జుల్ ఖిమార్ అనే బిరుదు ఉండేది. ఎందుకనగా అతడు ఎప్పుడు చూసిన ఒక వస్త్రాన్ని కప్పుకొని ఉండేవాడు. (అల్ కామిల్ ఫిత్తారీఖీ లి ఇబ్నే అసీర్ సంపుటి 2, పుట 201, జికర్ అక్బారుల్ అస్వద్ లి అన్సీ బిల్ యమన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)

మరికొందరి మాత్రం వారికి జుల్ ఖుమార్ అనే బిరుదు ఉన్నట్లుగా తెల్పుతుంటారు. అనగా ఎప్పుడు చూసిన మైకంలో ఉండేవాడు అని అర్థం. (సీరత్ సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి పుట 570)

మరికొన్ని కథనాలలో అతని బిరుదు జుల్ హిమార్ అని పేర్కొనడం జరిగింది. అందుకు గల కారణంను చూసినచో అస్వద్ వద్ద శిక్షణ ఇచ్చిన ఒక గాడిద ఉండేది. ఇతడు ఎప్పుడైన నీవు నీ యజమాని ముందు మోకాళ్ళపై కూర్చొనుము అని అన్నచో అది కూర్చునేది. కూర్చొమని అన్నచో కూర్చునేది. నిలబడు అన్నచో నిలబడేది. (అల్ అన్సాబ్ స్సహారి భాగం 1, పుట 387, ప్రచురణ 2006)

మరి కొందరు అతనిని జుల్ హిమార్ అని ఎందుకు పిలుస్తారు అనగా అతడు ఎక్కువగా గాడిదపై ప్రయాణం చేస్తుంటాడు. (మదారిజ్ న్నబువ్వత్ అనువాదం సంపుటి 2, పుట 481, ప్రచురణ జియాఉల్ ఖుర్ఆన్ పబ్లికేషన్స్ లాహోర్)

మొత్తానికి ఇలా లిఖించబడింది. అస్వద్ స్వయముగా తనకు తాను రహ్మానుల్ యమన్‌గా నామకరణం చేసుకున్నాడు. అదే విధముగా ముసైల్మా తనకు తానుగా రహ్మానుల్ యమామ అని నామకరణం చేసుకున్నాడు. అంతేగాకా తనపై దైవవాణి అవతరిస్తుందని, శత్రువులు ప్రతి ఎత్తుగడ తనకు ముందుగానే తెలుస్తుందని కూడ ప్రకటన చేసుకున్నాడు.

(సీరత్ సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి అనువాదం 571)

అస్వద్ మాటకారి తనం గలవాడు. అతడు ప్రజలకు కట్టుకథలను వినిపించేవాడు. (అల్ కామిల్ ఫిత్తారీఖీ లి ఇబ్నే అసీర్, సంపుటి 2, పుట 201, జికరుల్ అఖ్బారుల్ అస్వద్ అన్సీ బిల్ యమన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ 2006)

బుఖారికి చెందిన మరొక కథనము ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ముందుగానే ఇద్దరు అసత్య ప్రవక్తుత్వ వాదులు ప్రకటనలు చేయుదురు అని కలలో చూపించడం జరిగింది.

ఈ క్రమంలోనే హజ్రత్ అబూహురైరహ్ రజి ఉల్లేఖించిన ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. **ఖాల రసూలుల్లాహి బయినా అనా నాఇమున్ ఊతీతు బి ఖజాయినిల్ అర్జి ఫవూజిఅ ఫీ కఫ్ఫి సివారాని మన్ జహబిన్ ఫకబురా అలయ్య ఫ అవ్‌హా అల్లాహు ఇలయ్య అనిన్ ఫుఖ్‌హుమా ఫనఫఖ్‌తుహుమా ఫజహబా ఫ అవ్వల్‌తుహుమాల్ కజ్జబైనిల్లజైని అనా బయినహుమా సాహిబ సన్ఆఅ వ సాహిబల్ యమామతి** (సహీ బుఖారి, కితాబుల్ ముఘాజి బాబ్ వఫద్ బనీ హునైఫాత కథనము 4375)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నేను నిద్రిస్తున్న సమయంలో నాకు ఒక కల వచ్చింది. ఆ కలలో నాకు భూమండలంపై ఉన్నటు వంటి ఖజానాలను అందించడం జరిగింది. కాని నా చేతికి రెండు బంగారు కడియాలు ఉన్నాయి. ఆ దృశ్యం నాకు నచ్చలేదు. అంతలోనే అల్లాహ్ తాలా నేను ఆ రెండింటిపై ఊదవలెనని నాపై దైవవాణిని అవతరింపజేశాడు. నేను వాటిపై ఊదగానే అవి మాయమైపోయాయి. దాని అర్థమేమనగా, ఇద్దరు అసత్య ప్రవక్తుత్వ ప్రకటనలు చేయుదురు. వారిలో ఒకరు సనఆ కు చెందిన అస్వద్ అన్సీ మరియు యమామకు చెందిన ముసైల్మా కజ్జాబ్

బుఖారిలోనే మరొక కథనము ఇలా గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. నాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వప్నమును గూర్చి వినిపించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నేను పడుకొని ఉన్నాను. ఆ సమయం వచ్చిన కలలో నా రెండు చేతులకు రెండు బంగారు కడాలు ఉన్నాయి. వాటిని చూసి నేను భయపడ్డాను. వాటిని కీడుగా భావించాను. అంతలోనే వాటిపై ఊదవలెనని నాకు తెలుపడం జరిగింది. నేను ఆ రెండింటిపై ఊదినాను. అవి ఎగిరిపో యాయి. అనగా అల్లాహ్ వైపు నుండి ఆదేశించడమైనది. నేను ఆ కలకు నాకు వ్యతిరేకముగా ఇద్దరు అసత్య ప్రవక్తుత్వ ప్రకటనలు చేయువారు నిలబడుదురు అని అర్థాన్ని తీసుకున్నాను. (సహీ బుఖారి, కితాబుల్ ముఘాజి బాబ్ ఖిస్సతుల్ అస్వదుల్ అన్సీ హదీస్ 4379)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈరాన్ చక్రవర్తికి ఇస్లాం ప్రచారంను గూర్చి ఒక లేఖ వ్రాసారు. అందుకు అతడు కోపగ్రస్తుడై తన సామంత రాజ్యమైన యమన్ రాజు బాఅజాన్‌కు కొందరు అతని పేరు బద్‌హాన్ అని పేర్కొన్నారు. మొత్తానికి అతడు ఆ వ్యక్తిని అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తలను తీసుకొని రాజదర్బార్‌కు రమ్మని ఆదేశించాడు. బాజాన్ ఇద్దరు వ్యక్తులను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపించాడు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో నా అల్లాహ్ నాకు తెల్పినదేమనగా నీ చక్రవర్తిని అతని కుమారుడైన శీరవయి హతమార్చి అతడే సింహాసనంపై కూర్చున్నాడు అని తెల్పి, బాజాన్‌కు కూడ ఇస్లాం సందేశాన్ని అందించారు. ఆపై అతనిని ఉద్దేశిస్తూ ఒకవేళ నీవు ఇస్లాంనుస్వీకరించినచో నీవు యదావిధిగా యమన్‌కు రాజుగానే కొనసాగుదువు అని కూడ అన్నారు. ఈ సందేశాన్ని విన్న తరువాత ఆ ఇద్దరు వ్యక్తులు తిరిగి వెళ్ళిపోయారు. బాజాన్‌కు మొత్తం విషయాన్ని తెలిపారు. కొన్ని రోజులకే బాజాన్‌కు ఒక సమాచారం అందినది. నిజానికి కిస్రాను అతని కుమారుడైన శీరవియనే హతమార్చినాడని, అతని స్థానంలో స్వయముగా చక్రవర్తిగా ప్రకటించు కున్నాడని తెలిసింది. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి పూర్తి గావడంను చూసిన బాజాన్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందించిన ఇస్లాం సందేశాన్ని స్వీకరించాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అతనినే యమన్‌కు అధికారిగా నియమించారు.

(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి (అనువాదం) ముహమ్మద్ హుస్సైన్ హైకల్ ఉర్దూ అనువాదం పుట 117-118)

ఈ లేఖను గూర్చి మరియు ఇస్లాం సందేశాన్ని గూర్చి కిస్రా పలికిన పలుకులను హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఒక చోట ఈ విధముగా పేర్కొన్నారు. అబ్దుల్లాహ్ బిన్ హుజాఫా రజి ఇలా తెలిపారు. నేను ఆలేఖను తీసుకొని కిస్రా దర్బార్‌కు చేరుకోని లోనికి రావడానికి అనుమతిని కోరగా అందుకు అనుమతినిచ్చారు. అప్పుడు నేను ముందుకు వెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి లేఖను కిస్రాకు అందించగా అతడు అనువాదకుడికి ఇచ్చి చదవమని ఆదేశించాడు. ఆ అనువాదకుడు అనువాదం చేస్తూ లేఖను చదివి వినిపించగా కిస్రా ఆవేశంతో లేఖను చింపి పారేశాడు. ఈ విషయాన్ని అబ్దుల్లాహ్ బిన్ హుజాఫా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపగా, అందుకు వారు (స) "కిస్రా మన లేఖతో వ్యవహరించి నట్లుగానే అల్లాహ్ తాలా అతని సామ్రాజ్యంతో వ్యవహరించును" అని అన్నారు.

కిస్రా ఇలా కోపగించుకోవడానికి గల కారణమేమనగా రోమన్ సామ్రాజ్యం నుండి పారిపోయి ఈరాన్ సామ్రాజ్యంలో కలిసిపోయిన యూదులను ఆధారం చేసుకొని అరబ్‌కు చెందిన కొందరు యూదులు రోమన్ ప్రభుత్వానికి వ్యతిరేకముగా జరుగుతన్న కుట్రలు కుతంత్రాలలో కిస్రాకు సహకరించుటకు బదులుగా కిస్రాను తలదన్నుతున్నట్లుగా వ్యవహరిస్తూ కిస్రాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా చాలా కల్పిత కథనాలు చెప్పసాగారు. వారు చేస్తున్న ఫిర్యాదులు ఒకవైపు కాగా మరోవైపు హుజూర్ (స) లేఖ రావడం వారి ఫిర్యాదులను బలపర్చినట్లు అయినది. కావున ఈ వ్యక్తి తన సామ్రాజ్యంపై అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కిస్రా సామ్రాజ్యంను ఆధీనపర్చుకోవాలని చూస్తున్నట్లుగా భావించాడు. ఇది అతని ఆలోచన. కావున ఈ లేఖను అందిన వెంటనే కిస్రా తన యమన్‌కు చెందిన గవర్నర్‌కు ఒక లేఖ వ్రాసాడు. దాని సారంశమేమనగా ఖురైష్‌లకు చెందిన ఒక వ్యక్తి ప్రవక్తుత్వ ప్రకటన చేశాడు. తన ప్రకటనలలో క్రమేణా పెరుగుతూ పోతున్నాడు. కావున నీవు వెంటనే అతని వద్దకు ఇద్దరు వ్యక్తులను పంపించి అతనిని పట్టుకొని నా ముందు నిలబెట్టుము అని ఆదేశించాడు. అందుకు కిస్రా రాజు తరుపున యమన్‌కు గవర్నర్‌గా ఉన్నటు వంటిబాజాన్ ఒక సైనిక అధికారిని ఒక ప్రయాణికుడిని ఇద్దరిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు పంపించాడు. వారితో పాటు ఒక లేఖను దాని సారంశమేమనగా, ఈ లేఖ అందగానే వెంటనే వారితో కలిసి కిస్రా దర్బార్‌లో హాజరు కమ్ము అని ఉన్న దానిని పంపించాడు. ఆ సైనికాధికారి ముందుగా మక్కావైపు వెళ్ళాడు. కాని తాయిఫ్ సమీపంనకు చేరుకున్న తరువాత అతనికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ఉన్నట్లుగా తెలిసింది. కావున అతడు మదీనాకు చేరుకున్నాడు. మదీనా చేరుకొని అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నాడు. కిస్రా యమన్ గవర్నర్ అయినా బాజాన్‌కు మిమ్ములను పట్టుకొని అతని ముందు ప్రవేశపెట్టమని ఆదేశించాడు కావున ఒకవేళ మీరు ఈ ఆదేశాన్ని వ్యతిరేకించినచో అతడు మిమ్ములను మరియు మీ జాతిని, మీ దేశాన్ని నాశనం చేస్తాడు. కావున మీరు తప్పకుండా మాతో పాటు బయలుదేరండి అని అన్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని మాట విన్న తరువాత వారితో మంచిది! మీరు రేపు నాకు కలువండి అని అన్నారు. రాత్రివేళ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌తో దుఆ చేశారు. వైభవోపేతుడైన అల్లాహ్ హుజూర్ (స)కు కిస్రా చేసిన తప్పుకు శిక్షగా అల్లాహ్

తాలా అతని కుమారుడికి అతనిపై ఆధిక్యతను ప్రసాదించాడు అనే శుభవార్తను అందించాడు.

కావున అతడు ఆ సంవత్సరం యొక్క జమాదిల్ ఊలాకు చెందిన 10వ తేది సోమవారం రోజున కిస్రాను హతమార్చినాడు. మరికొన్ని కథనాల మేరకు హుజూర్ (స) ఇలా తెలిపారు. ఈ రోజు రాత్రి అతడు అతనిని హతమార్చినాడు. బహుశా ఆ రాత్రి కూడ జమాదిల్ ఊలా కు చెందిన రాత్రిఅయి ఉండవచ్చును.

ఉదయం కాగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పిలిపించి వారికి ఈ భవిష్యవాణిని వినిపించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బాజాన్ వైపు ఒక లేఖను వ్రాసారు. కిస్రా ఫలాన తేది, ఫలాన మాసం, ఫలాన రోజున హతమార్చబడునని నా అల్లాహ్ నాకు తెల్పినాడు. అనేది ఆ లేఖ సారంశం. ఈ లేఖ యమన్ గవర్నర్‌కు చేరగానే అతడు" ఒకవేళ వీరు సత్యమైన ప్రవక్త అయినచో వీరు చెప్పినట్లుగానే జరుగుతుంది. లేనిచో వీరి మరియు వీరి దేశం సురక్షితముగా ఉండదు" అని అన్నాడు. కొన్ని రోజుల వ్యవధిలోనే ఈరాన్‌కు చెందిన ఒక నావ యమన్ ఓడరేవుకు వచ్చి చేరుకున్నది. ఈ క్రమంలోనే గవర్నర్‌కు చక్రవర్తియొక్క లేఖ కూడ అందినది. ఆ లేఖలో ఉన్న ముద్రను చూడగానే యమన్ గవర్నర్ మదీన ప్రవక్త సత్యాన్ని పలికినారు. వారు చెప్పినట్లుగానే ఈరాన్ చక్రవర్తి మారిపోయాడు. ఈ లేఖపై మరొక చక్రవర్తి పేరుగల ముద్ర ఉన్నది అని అన్నాడు. అతడు ఆ లేఖను తెరిచి చూడగా అందులో ఈ విధముగా గలదు. యమన్ గవర్నర్ అయినా బాజాన్‌కు కిస్రా షిరవియా వ్రాయునదేమనగా, నేను నా తండ్రి అనగా గత రారాజును హతమార్చాను. అందుకు కారణం అతడు ఈ దేశంలో రక్తపాతానికి తెరలేపాడు. దేశంలో ఉన్నటు వంటి మంచి వారిని హత్య చేయించాడు. ప్రజలపై దౌర్జన్యం చేశాడు. నా ఈలేఖ అందడంతోనే నీవు నీ క్రింద పనిచేయుచున్న అధికారులతో నా విధేయతను అంగీకరిస్తున్నట్లుగా ప్రమాణం తీసుకొనుము. ఇంతకు ముందు నా తండ్రి అరబ్‌లో ప్రవక్తృత్వపు ప్రకటన చేసిన ప్రవక్తను బంధించమని ఆదేశించాడు. నేను ఆ ఆదేశాన్ని రద్దుచేస్తున్నాను అని గలదు. ఆ లేఖను చదివి బాజాన్ ఎంతగా ప్రభావితుడైనాడనగా ఆ సమయంలోనే తన మిత్రులందరితో కలిసి ఇస్లాంను స్వీకరించాడు. ఆపై తాము ఇస్లాంను స్వీకరించిన విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిపారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్ అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 317-319) దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్‌లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వివరముగా పేర్కొన్నారు.

బాజాన్ మృతి చెందిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అమీర్‌లను యమన్ దేశపు అనేక రాష్ట్రాలలో జకాత్ సేకరులుగా పర్యవేక్షకులుగా నియమించారు. ఆపై హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజిను యమన్ మరియు హజర్ మౌత్ ప్రాంతాలకు ముఅల్లిమ్‌గా నియమించారు. కావున వారు ఆ ప్రాంతాలన్నింటిని పర్యటిస్తూ ఉండేవారు. అస్వద్ ఒక జ్యోతిష్యుడు. అతడు యమన్‌లోని దక్షణ భాగంలో ఉండేవాడు. అతడు గారడి చేసేవాడు. మరియు సందర్భానుసారంగా మాట్లాడేవాడు. ఈ కారణం చేతనే అతి త్వరలోనే అతడు ప్రజలను ఆకట్టుకున్నాడు. ఆ తరువాత అతడు ప్రవక్తృత్వ ప్రకటన చేశాడు. అతని వద్దకు ఒక దేవదూత వస్తున్నట్లుగా, అతనికి అన్ని విషయాలను గూర్చి తెల్పుచున్నట్లుగా, అతని శత్రువుల కుట్రలు కుతంత్రాలను నాశనం చేస్తున్నట్లుగా అతడు వ్యవహరించే వాడు. ఫలితముగా అమాయక ప్రజలు , మూర్ఖులు పెద్ద సంఖ్యలో అతనికి శిష్యులుగా మారిపోయారు. నిజానికి అస్వద్ అన్సీ యమన్ కేవలం యమనీయులదే అనే నినాదాన్ని తెరపైకి తీసుకవచ్చాడు. కావున యమన్ ప్రజలు ఈ జాతీయతతో కూడిన నినాదానికి చాలా ప్రభావితులైనారు. ఈ నినాదం కూడ చాలా పురాతనమైనది. నేడు కూడ ఈ నినాదాన్ని ఉపయోగిస్తున్నారు. ఇలాంటి వాటి ద్వారా ప్రపంచంలో అలజడలు సృష్టిస్తున్నారు. మొత్తానికి ఇస్లాం యమన్ దేశ ప్రజలలో పూర్తి స్థాయిలో అంతర్లీనం కాలేదు. అందుకు వారు పరుల ఆధిపత్యం నుండి స్వతంత్రమును పొందడం కోసం అస్వద్ అన్సీ ప్రారంభించిన జాతీయ నినాదంను ఎంచుకున్నారు. అతనితో కలిసిపోయారు.

ఇలాంటి భయంకరమైన సమాచారాలు మదీనాకు చేరుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌత యుద్ధంలో అమరులైన వారి ప్రతీకారం తీర్చుకోవడం కోసం ఉత్తర భాగం నుండి కొనసాగుచున్న దాడులను అరికట్టడం కోసం హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి నాయకత్వంలో ఒక సైన్యాన్ని ఏర్పాటుచేశారు. ఈ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యమన్ నాయకులకు అస్వద్ అన్సీతో యుద్ధం కొనసాగించండి అని ఆదేశాలు పంపారు. ఉసామా సైన్యం విజయం సాధించి రాగానే ఆ సైన్యాన్ని యమన్‌కు పంపిస్తామని సందేశాన్ని కూడ అందించారు. (అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 201, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (సీరత్ సయ్యదినా హజ్రత్ అబూబకర్‌సిద్దీఖ్ రజి అబూన్నసర్ అనువాదం పుట 571)

అస్వద్ అన్సీ సైన్యంలో 700 గుర్రాలున్నాయి. అతడు చాలా పెద్ద సైన్యాన్ని సిద్ధం చేసుకున్నాడు. గుర్రాలు కాకుండా ఒంటెలు కూడ ఎక్కువ సంఖ్యలోనే ఉన్నాయి. ఆ తరువాత అతని పట్టు రోజు రోజుకు పెరుగుతూనే పోయింది. ముజ్‌హిజ్ తెగలో అతనికి ప్రతినిధిగా అబర్ బిన్ మఅది కరిబ్ కొనసాగుచున్నాడు. అమర్ బిన్ మఅది కరిబ్ యమన్ దేశపు ప్రముఖ గుర్రపు స్వారిచేయువాడు. కవి, వక్త. అతనికి అబూ సౌర్ అనే బిరుదు కూడ గలదు. హిజ్రి 10వ సంవత్సరంలో బనూ జబీద్ తెగవారితో కలిసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇస్లాంను స్వీకరించాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అతడు ధర్మభ్రష్టత్వంను ఎంచుకున్నాడు. కాని తరువాత కాలంలో అతడు మరల సత్యాన్ని స్వీకరించి ఖాదిసియా యుద్ధంలో తన వీరత్వాన్ని ప్రదర్శించారు. చివరికి హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ చివరి కాలంలో వారు సాధారణ మరణాన్ని పొందారు. (అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట202, 166, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(తారీఖే అదబ్ అరబి అనువాదం పుట 67-68, ప్రచురణ గులాం అలీ ప్రింటర్ లాహెూర్)

మొత్తానికి మరల ఇలా వ్రాసారు: అస్వద్ అన్సీ ముందుగా నజ్రాన్ ప్రజలపై దాడి చేసి హజ్రత్ అమర్ బిన్ హజమ్ రజి మరియు హజ్రత్ ఖాలిద్ బిన్ సయిూద్ రజిలను అక్కడి నుండి వెళ్ళగొట్టాడు. ఆ తరువాత సనఅ పై దాడి చేశాడు. అక్కడ ఉన్నటువంటి హజ్రత్ షహర్ బిన్ బాజాన్ రజి అస్వద్‌ను ఎదురించారు కాని ఆ ప్రయత్నంలో అమరులైనారు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ఆ రోజులలో సనఅలోనే ఉన్నారు. కాని పరిస్థితుల దృష్ట్యా మ ఆరిబ్‌లో ఉన్నటు వంటి హజ్రత్ అబూ మూసా రజివద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి ఇద్దరు కలిసి హజర్ మౌత్‌కు వెళ్ళారు. ఆ విధముగా అస్వద్ అన్సీ యమన్ దేశపు అన్ని ప్రాంతాలను కైవసం చేసుకున్నాడు. అస్వద్ అన్సీ హజ్రత్ షహరి బిన్ బాజాన్ వీరమరణం పొందిన తరువాత వారి శ్రీమతిని బలవంతముగా పెళ్ళి చేసుకున్నాడు. ఆమే పేరు మర్జుబానా. కొన్ని గ్రంథాలలో ఆమే పేరును ఆజాద్ అని పేర్కొనడం జరిగింది. ఆ తరుణంలోనే హజర్ మౌత్ మరియు యమన్ దేశాల ప్రజలకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి మీరు అస్వద్ అన్సీతో యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉండండి అనే ఆదేశాలతో కూడిన లేఖలు అందాయి. ఇందుకై హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ముందుకు వచ్చారు. వారిని చూసి ముసల్మానులు కూడ గుండె ధైర్యాన్ని పెంచుకున్నారు. జిష్‌నస్ దైలమీ ఇలా పేర్కొన్నారు. వబర్ బిన్ యుజన్నిస్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి లేఖను తీసుకొని మా వద్దకు వచ్చారు. జిష్‌నస్ దైలమీ పేరు కొన్ని చోట్ల జుషైస్ దైలమీ అని లిఖించబడింది. మొత్తానికి అస్వద్ అన్సీని హతమార్చడం కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖలు యమన్‌కు పంపబడిన వారిలో వీరు కూడ ఒకరు. వారు ఫిరోజ్ మరియు వాజూవయతో కలిసి అతనిని హతమార్చారు. (అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 201-202, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ఉసదుల్ ఘాబా భాగం 1, పుట 535, భాగం 2, పుట 643, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(మదారిజు న్నబువ్వత్ సంపుటి 2, పుట 474 షబ్బీర్ బరాదర్జ్ లాహెూర్ 2004)

వబర్ బిన్ యుహన్నిస్ పేరు వబ్‌ర బిన్ యుహన్నిస్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరు యమన్ వంశీయులలో ఒకరు. హిజ్రి 10వ సంవత్సరంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇస్లాంను స్వీకరించారు. వారు ఇలా తెలిపారు. ఆ లేఖలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను ఈ విధముగా ఆదేశించారు. మేము మా ధర్మంపై పటిష్టముగా కొనసాగవలెయును, అస్వద్‌తో యుద్ధం చేయవలెను. అప్పటి వరకు ఇస్లాంలో ఉన్న ప్రజలందరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశాన్ని అందించవలెను. ధర్మ రక్షణ కోసం ముందుండాలి. కావున మేము ఆ ఆదేశాలకు అనుగుణముగా

నడుచుకున్నాము. కాని అస్వద్‌ను ఎదురించుట మాత్రం మాకు చాలా కష్టముగా అనిపించింది. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 248, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)(అత్తబ్ఖాతుల్ కుబ్రా భాగం 6, పుట 62-63, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2017)(ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 408, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2016)

జిష్‌నస్ దైలమి మరల ఇలా తెలిపారు. మాకు ఒక విషయం అర్ధమైనది. అస్వద్ అన్సీ మరరియు ఖౌస్ బిన్ అబ్దే యఘూస్‌ల మధ్య కొన్ని విభేదాలు వచ్చాయని తెలిసింది. ఇరువురి మధ్యలో వైరుధ్యం ఏర్పడింది. లేదా ఎంతో కొంత మనస్పర్ధాలు ఏర్పాడ్డాయి. కావున ఖైస్ ప్రాణాలకు ముప్పు ఉన్నదని మేము భావించాము.

ఖైసే బిన్ అబ్దే యఘూస్ పేరు మరియు అతని వంశంను గూర్చి విభిన్న కథనాలున్నాయి. ఒక కథనము ప్రకారం అతని పేరు హుబైరహ్ బిన్ అబ్దే యఘూస్ అని గలదు. మరికొన్ని కథనాలలో అబ్దే యఘూస్ బిన్ హుబైర్ అని కూడ గలదు. మొత్తానికి అబూ మూసా ఇలా తెలిపారు. వీరి పేరు ఖైస్ బిన్ అబ్దే యఘూస్ బిన్ మక్‌షూ. మరొక కథనములో వీరు అనుచరులు కాదని గలదు. కాని ఇతర కథనాల దృష్ట్యా చూసినచో వీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసారని, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను ఉల్లేఖించు భాగ్యము కూడ లభించిందని పేర్కొనబడింది. వీరు కూడ అస్వద్ అన్సీని హతమార్చువారిలో ఒకరు. పైగా అమర్ బిన్ మఅద్ది కర్‌బ్ గారి మేనల్లుడు. వీరు యమన్‌లో ముందుగా ఇస్లాంను వీడినారు. కాని తరువాత మరల ఇస్లాంను స్వీకరించారు. ఇరాక్ విజయం, ఖాదిసియా యుద్ధంలో వీరు చాలా ప్రావీణ్యతలను ప్రదర్శించారు. వీరు నిహావంద్ యుద్ధంలో కూడ పాల్గొన్నారు. సిఫ్ఫీన్ యుద్ధంలో హ్రజత్ అలీ రజితో కలిసి వీరమరణం పొందారు. జిష్‌నస్ దైలిమి ఇలా తెలిపారు: మేము ఖైస్‌కు ఇస్లాం సందేశాన్ని అందజేశాము. అతనికి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సందేశాన్ని అందించాము. ఫలితముగా మేము ఆకాశం నుండి దిగివచ్చిన వారలుగా అతడు భావించసాగారు. అందుకే అతడు వెంటనే మా మాటను విన్నాడు. ఆ విధముగా మేము ఇతరులకు కూడ లేఖలు వ్రాసాము. అనేక తెగలకు చెందిన నాయకులు కూడ అస్వద్‌తో పోరాడుటకు ముందుకు వచ్చారు. వారు కూడ లేఖల ద్వారా మాకు సహాయంను అందిస్తామని వాగ్దానాలు చేశారు. అందుకు మేము తుది నిర్ణయం తీసుకొని మరల మేము మీకు లేఖలు వ్రాయనంత వరకు మీరు అక్కడే ఉండండి, ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశం అందడం వలన అస్వద్ అన్సీతో తప్పకుండా పోరాడవలసి ఉంటుంది అని చెప్పాము. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నజ్రాన్ ప్రజలందరికి కూడ అస్వద్ వ్యవహార శైలిని వివరిస్తూ పోరాటం కోసం సిద్ధముగా ఉండాలని సూచించారు. వారు కూడ హుజూర్ (స) ఆదేశాన్ని అంగీకరించారు. ఈ విషయం అస్వద్‌కు తెలియగా తన నాశనం తథ్యమని అతడు గ్రహించాడు. జిస్‌నస్ దైలమి మరల ఇలా తెలిపారు: నాకు ఒక ఉపాయం వచ్చింది. నేను అస్వద్ భార్య ఆజాద్ వద్దకు వెళ్ళాను. ఆమే షహర్ బిన్ బాజాన్ గారి భార్య. ఆమే భర్తను హత్యచేసి అస్వద్ ఆమేను పెళ్ళి చేసుకున్నాడు. నేను ఆమేకు అస్వద్ చేతిలో ఆమే ప్రథమ భర్త అయినా హ్రజత్ షహర్ బిన్ బాజాన్ వీరమరణం, వారి కుటుంబానికి చెందిన ఇతర సభ్యుల వినాశనం, కుటుంబ సభ్యులకు చేసిన అన్యాయం, వారిపై చేసిన దౌర్జన్యాలను గుర్తుచేశాను. అస్వద్‌కు వ్యతిరేకముగా తమకు సహకరించమని ఆమేను కోరాము. అందుకు ఆమే చాలా సంతోషంతో ఏర్పాట్లు చేసుకున్నది. ఈ క్రమంలో ఆమే ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! నేను అస్వద్‌ను దేవుని ప్రాణులన్నింటిలో చాలా నీచమైన ప్రాణిగా భావిస్తున్నాను. ఇతడు అల్లాహ్ ఏ హక్కును గౌరవించడు. అల్లాహ్ నిషేదించిన ఏ వస్తువు నుండి దూరముగా ఉండడు. కావున మీరు దాడి చేయడానికి ముందు నాకు చెప్పండి. అందుకు నేను ఒక పన్నాగంను సిద్ధం చేస్తాను అని మాట ఇచ్చారు. చివరికి ఒక్క ప్రక్క ప్రణాళికతో అస్వద్ అన్సీ యొక్క ఆ శ్రీమతి సహకారంతోనే ఒక రాత్రి అస్వద్ అన్సీ కోటలోకి ప్రవేశించి అతనిని హత్య చేయడం జరిగింది. ఉదయం కాగానే కోట గోడపై నిలబడి ధర్మభ్రష్టుడైన అస్వద్ అన్సీ మరణించాడు అని గట్టిగా ప్రకటన చేయడం జరిగింది. అప్పుడు ముసల్మానులు అవిశ్వాసులు కోట చుట్టు ఏకమయ్యారు. ఆ తరువాత వారు ఫజ్ నమాజ్‌కు అజాన్ ఇచ్చారు. ఆ క్రమంలో అష్‌హదు అన్న ముహమ్మద రసూలుల్లాహ్ అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త అని, అస్వద్ అన్సీ అసత్యుడు అని అర్ధం. ఆ తరువాత అతని తలను బయటికి విసిరి వేయడం జరిగింది. ఈ విధముగా ఈ విద్రోహం మూడు నెలల తరువాత మరొక కథనం ప్రకారం నాలుగు నెలల తరువాత పూర్తి స్థాయిలో చెలరేగి శాశ్వతముగా ముగిసిపోయింది. జకాత్ సేకరులు, అమీర్‌లు అందరు తమ తమ విధులను రోజువారి వలే కొనసాగించడంలో మునిగిపోయారు. హ్రజత్ ముఆజ్ బిన్ జబల్ రజి వారికి అమామత్ చేయించేవారు. అస్వద్ అన్సీ హత్య, అతని సైన్యం ఓటమిపాలవడం, అతని విపత్తు అంతమొందడం వంటి సమాచారాన్ని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పంపించారు. కాని ఆ సమాచారం చేరుకోవడానికి ముందే హుజూర్ (స) మృతి చెందారు. మరొక కథనం మేరకు ఏ రోజు అయితే అస్వద్ అన్సీ హత్య చేయబడ్డాడో ఆ రోజు రాత్రియే అల్లాహ్ తాలా తన దైవవాణి ద్వారా అస్వద్ అన్సీ మరణ వార్తను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశాడు. కావున మరుసటి రోజు ఉదయం ఆ వార్తను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు కూడ తెలిపారు. అతడిని ఫిరోజ్‌యే హత్య చేశాడని కూడ తెలిపారు. హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన తరువాత అందిన మొదటి శుభవార్త అస్వద్ అన్సీ మరణవార్తయే. అస్వద్ మరణ ఏ రాత్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినదో ఆ ఉదయమే హుజూర్ (స) మృతి చెందారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. అస్వద్ మరణవార్తను తీసుకవచ్చిన వ్యక్తి మదీనాకు చేరుకునే సమయానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పార్థివదేహాన్ని సమాధి చేయుచున్నారు. మరొక కథనములో అస్వద్ అన్సీ హత్యచేయబడిన విషయం తీసుకవచ్చిన వ్యక్తి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మృతి చెందిన 10 లేదా 12 రోజుల తరువాత మదీనాకు చేరుకున్నాడు. అప్పటి వరకు హ్రజత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. ఈ ఆంశంను గూర్చి అనేక కథనాలున్నాయి. మొత్తానికి ఆ రోజులలోనే అనగా 8 నుండి 10 రోజుల సమయంలోనే చేరుకున్నాడు.

అస్వద్ మరణం తరువాత గతంలో మాదిరిగానే సనాఅతో ముసల్మానుల ప్రభుత్వం మరల సుస్థిరపడింది.(అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ సంపుటి 5, పుట 404-405, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005) (హ్రజత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖలు, ఖుర్షీద్ అహ్మద్ ఫారూఖ్ పుట 60, ప్రచురణ జావేద్ భట్ ప్రెస్)( అల్ కామిల్ ఫి త్తారీఖ్ లి ఇబ్నే అసీర్ సంపుటి 2, పుట 201-204, జికర్ అఖ్బారుల్ అస్వద్ అన్సీ బిల్ యమన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006) (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి పుట 301, అనువాదం షమీమ్ అహ్మద్ ఖలీల్ సల్ఫీ)

కాని ఒక్కసారిగా మరల యమన్‌లో తిరుగుబాటు లేచింది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన విషయం తెలియగానే యమన్‌లో మరల శాంతించిన వాతవరణం అస్థవ్యస్థమైనది. ఖైస్ బిన్ అబ్దే యఘూస్ ఇతడు గతంలో ఫిరోజ్ మరియు దజూవయను కల్పుకొని అస్వద్ అన్సీని హతమార్చినాడో అతడే మరల ఇస్లాం నుండి బయటికి వచ్చాడు. ఇతడు సమర్ధుడు, పైగా ధీరుడు కూడ. జాతి ప్రేమ అతనిలో అణువణువు నిండియున్నది. యమన్‌లో ఫారసీయుల ఆధిపత్యంను చూసి ఎప్పుడు బాధపడేవాడు. ఆ ఆధిపత్యాన్ని అంతం చేసి ఫారసీయుల సంతోషాన్ని, సమైక్యతను, ఆర్ధిక ప్రాధాన్యతను మట్టిలో కలపాలని కంకణం కట్టుకున్నాడు. మొదటి నుండే అతడు ఒక విజయవంతమైన నాయకుడు. అతడు అస్వద్ సైన్యాధికారులతో ఒప్పందం చేసుకున్నాడు. ఫారసీయులను దేశం నుండి వెళ్ళగొట్టడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నాడు. ఫిరోజ్ మరియు దాజూవియా ఇద్దరితో అతడు సంబంధాలను చెడుకొట్టుకున్నాడు. దాజూవియాను మోసపూరితముగా హత్య చేశాడు. ఫిరోజ్ చంపబడుతూ బయటపడ్డాడు. ఫిరోజ్ హ్రజత్ అబూబకర్ రజికు తన మరియు ఫారసీయుల విధేయతను గూర్చి తెల్పుచూ తమకు సహాయంను అందించమని, ఇస్లాం కొరకు మేము అన్ని త్యాగాలకు సిద్ధమని అభ్యర్ధించు కున్నాడు. (హ్రజత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖలు, ఖుర్షీద్ అహ్మద్ ఫారూఖ్, పుట 60-61, ప్రచురణ జావేద్ భట్ ప్రెస్)

మరల ఇలా లిఖించబడింది: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంలో హజర్ మౌత్ ప్రాంతంలో జియాద్ బిన్ లబీద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జకాత్ సేకరులుగా కొనసాగు చున్నారు. హ్రజత్ జియాద్ బిన్ లబీద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం

గారి అనుచరులు. హజ్రత్ జియాద్ రజి గారి కుమారుడి పేరు అబ్దుల్లాహ్. ఉక్బా సానియా రోజున 70 మంది అన్సారులతో కలిసి వీరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇస్లాంను స్వీకరించారు. ఇస్లాంను స్వీకరించిన తరువాత వారు మదీనాకు చేరుకోవడంతోనే తమ తెగకు బనూ బయాజకు చెందిన విగ్రహాలను ధ్వంసం చేశారు. గతంలో వారు విగ్రహాలను ఆరాధించేవారు. ఆ తరువాత వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి అనగా మక్కాకు చేరుకున్నారు. అక్కడే నివాసం ఉన్నారు. చివరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి మదీనాకు రాగా, వారు కూడ ప్రస్థానం చేసి మదీనాకు వచ్చారు. అందుకే జియాద్ రజిను ముహాజిర్ అన్సార్ అని పిలుస్తారు. ప్రస్థానం కూడ చేశారు, పైగా వారు అన్సారుడు. హజ్రత్ జియాద్ రజి బదర్, ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతోకలిసి పోరాడినారు. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్నారు. ఆ క్రమంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ బయాజ్ తెగ వారి వీధిలో నుండి ప్రయాణిస్తుండగా, హజ్రత్ జియాద్ రజి హుజూర్ (స)కు అహలన్ వ సహలన్ అని ఆహ్వానించారు. హుజూర్ (స) నివాసం ఉండడం కోసం తమ గృహాన్ని ఇచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో నా ఒంటెను విడిచి పెట్టుము. అదే ఒక స్థావరాన్ని వెదుకుతుంది అని అన్నారు. హిజ్రి 9వ సంవత్సరపు మొదటి నెల అయిన మొహర్రం మాసంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సద్కా మరియు జకాత్‌ను సేకరించుటకు వేరు వేరుగా సేకరులను నియమించారు. ఈ క్రమంలోనే హజ్రత్ జియాద్ రజిను కూడ హజర్ మౌత్ ప్రాంతానికి జకాత్ సేకరులుగా నియమించారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలం వరకు వారు ఈ పదవిపైనే కొనసాగారు. ఆ పదవి నుండి విరమణ పొందిన తరువాత వారు రజి కూఫాలో నివాసంను ఏర్పాటు చేసుకున్నారు. అక్కడే హిజ్రి 41వ సంవత్సరంలో మృతి చెందారు.

(అత్తబ్ఖాతుల్‌కుబ్రా సంపుటి 3, పుట 302, ప్రచురణ దారుల్ అహ్యా అత్తారసుల్ అరబి బెహరూత్ 1996) (పచాస్ సహాబ రజి తాలిబ్ హాష్మి పుట 557–559, అల్ బదర్ పబ్లికేషన్స్ లాహోర్)

మరల హజ్రత్ ముహాజిర్ రజి నజ్రాన్ వైపు బయలుదేరు అంశాన్ని గూర్చి ఈ విధముగా వ్రాసారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఎంపిక చేసిన 11 సైన్యాలలో అన్నింటి కంటే చివరిలో హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్యా రజి గారి సైన్యం మదీనా నుండి యమన్‌కు బయలు దేరింది. యమన్‌లో ముహాజిర్ మరియు అన్సార్‌ల అనుచరులతో (రజి)తో కూడిన ఒక సైన్యం ఉన్నది. కావున ఈ సైన్యం మక్కా మార్గం ద్వారా బయలు దేరుచుండగా మక్కాకు చెందిన అత్తాబ్ బిన్ ఉసయ్యద్ సోదరుడు మరియు మక్కా అమీర్ అయినా ఖాలిద్ బిన్ ఉసయ్యద్ కూడ ఆ సైన్యంతో కలిసి బయలుదేరినారు. ఈ సైన్యం తాయిఫ్‌కు చేరుకోగా అక్కడ ఉన్నటు వంటి అబ్దుర్రహ్మాన్ బిన్ అబుల్ ఆస్ కూడ తన మిత్రులతో కలిసి ఈ సైన్యంలో చేరినారు. ఈ విధముగా మార్గ మధ్యలో అనేక తెగలకు చెందిన ప్రజలు ఈ సైన్యంలో చేరుతూనే ఉన్నారు. (సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి పుట 305, అనువాదం షమీమ్ అహ్మద్ ఖలీల్ సల్ఫీ) అలా మొత్తానికి ఇదొక పెద్ద సైన్యంగా మారిపోయింది.

అమర్ బిన్ మఅది కరిబ్ మరియు ఖైస్ బిన్ మక్షూను బంధించు అంశంను గూర్చి ఈ విధముగా లిఖించబడింది.: ముందుగా ప్రస్తావించినట్లుగా అమర్ బిన్ మఅది కరిబ్ తన వీరత్వం, బలం వలన ఇస్లామీయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేశాడు. ఆపై ఖైస్ బిన్ యఘూస్‌ను కూడ తనతో కలుపుకున్నాడు. వీరు ఇరువురు ప్రతి తెగవారి వద్దకు వెళ్ళేవారు. వారిని ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాడుటకు ప్రోత్సహించేవారు. అలా తిరుగుబాటును ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసేవారు. ఫలితముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వాగ్దానం చేసిన మరియు హజ్రత్ అబూబకర్ రజి కాలంలో కూడ తమ వాగ్దానాలను నిలబెట్టుకున్నా నజ్రాన్ ప్రజలు కాకుండా మిగిలిన తెగల వారందరు అమర్ బిన్ మఅద్దితో కలిసిపోయి ముసల్మానులకు వ్యతిరేకముగా నిలబడినారు. దేవుని మహత్యం వలన యమన్ ప్రజలకు హజ్రత్ ముహాజిర్ రజి ఒక పెద్ద సైన్యంతో యమన్‌కు వస్తున్నారని తెలియగానే వారందరు ఏమి చేయాలో తెలియక సందిగ్ధంలో పడిపోయారు. ఎందుకనగా హజ్రత్ ముహాజిర్ రజిసైన్యాన్ని ఎదురించే శక్తితమకు లేదని వారుగ్రహించారు. వీరు ఈ సందిగ్ధంలో ఉండగానే వారి నాయకులైన అమర్ బిన్ మఅద్ది మరియు ఖైస్ ల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. అయినా కూడ వారు కలిసికట్టుగా హజ్రత్ ముహాజిర్ రజితో యుద్ధం చేయాలని నిర్ణయించుకున్నారు. కాని వారు పరస్పరం మరల ఒకరు మరొకరిని హేళన చేసుకోసాగారు. చివరికి అమర్ బిన్ ముఅద్ది కరిబ్ ముసల్మానులతో కలిసి పోవాలని నిశ్చయించుకున్నారు. ఒక రాత్రి వారు అతని సైన్యంతో కలిసి ఖైస్ యొక్క స్థావరాలపై దాడి చేశాడు. ఖైస్‌ను బంధించి హజ్రత్ ముహాజిర్ రజి ముందు నిలబెట్టాడు. కాని హజ్రత్ ముహాజిర్ రజికేవలం ఖైస్ ఒక్కడినే బంధించకుండా అతనితో పాటు అమర్ బిన్ మఅద్ది కరిబ్‌నుకూడ బంధించి వారి ఇరువురి స్థితి గతులను గూర్చి హజ్రత్ అబూబకర్ రజిసన్నిధికి వ్రాస్తూ వారి ఇరువురిని కూడ పంపించారు.

ఖైస్ మరియు అమర్ బిన్ మఅద్ది లను హజ్రత్ అబూబకర్ రజి వద్దకు తీసుకవచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి ఖైస్‌ను ఇలా అడిగారు: నీవు అల్లాహ్ ప్రాణులపై దౌర్జన్యం చేస్తూ వారిని హత్య చేశావని, నీవు విశ్వాసులను వీడి అన్యారాధులను, ధర్మభ్రష్టులను మిత్రులుగా చేసుకున్నావని నీపై ఆరోపణలు వచ్చాయి అవి నిజమేనా? అని అడిగారు. ఒకవేళ స్పష్టమైన ఆధారాలు లభించినచో హజ్రత్ అబూబకర్ రజి అతనికి మరణ శిక్ష విధించాలని కూడ నిర్ణయించుకున్నారు. అందుకు ఖైస్ దాజూవయను హత్య
చేయు కుట్రనుండి వారితో చేతులు కలపడాన్ని పూర్తిగా నిరాకరించారు. వాస్తవానికి ఆ హత్యకు గోప్యముగా కుట్రపన్నారు. కావున ఈ హత్యానేరంలో ఖైస్ ప్రమేయం ఉన్నట్లు ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లభించలేదు. అందుకే హజ్రత్ అబూబకర్ రజి ఆధారాలు లభించని కారణంగా అతనికి మరణ శిక్ష విధించకుండా వదలి వేశారు. ఆ తరువాత రెండవ వ్యక్తిని తీసుకవచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి అమర్ బిన్ మఅద్ది కరిబ్‌ను ఇలా అడిగారు. ప్రతీ సారి ఓడిపోతున్నా కూడ లేక నీ చుట్టు ఉచ్చు బిగిస్తున్నా కూడ నీకు ఏ మాత్రం సిగ్గు రావడం లేదా?. ఒకవేళ నీవు ఈ ధర్మానికి సహాయం చేసినచో అల్లాహ్ నీకు ఉన్నతమైన స్థాయితో సత్కరించును. ఇలా హితోపదేశం చేసిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి అతనిని కూడ వదిలి పెట్టారు. అలా వారు ఇరువురు అనగా అమర్ మరియు ఖైస్‌లను వారి వారి తెగల వారికి అప్పగించడం జరిగింది. అప్పుడు అమర్ ఇలా అన్నాడు. నేను నిశ్చయముగా ఇక నుండి అమీరుల్ మోమినీన్ గారి హితోపదేశాలకు అనుగుణముగా నడుచు కుంటాను. ఇలాంటి పొరపాట్లు ఇకపై జరుగకుండా చూసుకుంటాను.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 299, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి (అనువాదం) ముహమ్మద్ హుస్సేన్ హైకల్ ఉర్దూ అనువాదం పుట 253–254)

స్పష్టమైన ఆధారాలు లేనందున పైగా వారి ఇరువురు వారి నాయకత్వం పరంగా, వారి విజ్ఞాన పరంగా ప్రాముఖ్యతను కల్గియున్నందున వారిని క్షమించారు. వారిని క్షమించిన అంశంను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి చరిత్ర కారులు ఈ విధముగా వ్రాసారు: అబూబకర్ రజి చాలా దూరదృష్టి గలవారు. చాలా ముందు చూపు గలవారు, రాబోవు కాలపు ఫలితాలను గూర్చి ముందుగా ఆలోచించేవారు.

కఠినముగా వ్యవహరించవలసిన చోట కఠినముగానే వ్యవహరించే వారు. క్షమించ వలసిన చోట, మన్నించవలసిన చోట క్షమించేవారు, మన్నించే వారు. వారు రజి చెల్లాచెదురైన తెగలను ఇస్లాం పతాకం క్రింద ఏకం చేయాలని ఆకాంక్షించేవారు, ప్రయత్నించేవారు. వారి రజి విజ్ఞతతో కూడిన పాలన దక్షతలో భాగంగా అనేక తెగలవారు తిరిగి ఇస్లాంను స్వీకరించినప్పుడు వారందరిని వారు రజి క్షమించివేశారు. వారు రజి యమన్‌లో ధర్మభ్రష్టతను అవలంభించిన తెగలన్నింటిని ఇస్లామీయ ప్రభుత్వం క్రింద ఏకం చేశారు. ఇస్లామీయ సామ్రాజ్యం, విజయాలు, ముసల్మానుల గౌరవ మర్యాధలు, వారి వీరత్వం, శక్తి సామర్థ్యాలు, వారి వైభవాలన్నింటిని ముందుగానే చూపించారు. అన్య తెగలవారితో వాటిని కొనియాడింపజేశారు. ఫలితముగా వారందరు కూడ ఇస్లామీయ ప్రభుత్వ చాయలో ఏకమైన రసూలుల్లాహ్ ఖలీఫా విధేయతను స్వీకరించారు. అబూబకర్ రజి ఆయా తెగలవారి మనస్సులను ఆకట్టుకోవడం కోసం కొన్ని కానులను కూడ ఇచ్చారు, కఠినముగా వ్యవహరించుటకు బదులుగా మృదుత్వంతో, స్నేహపూర్వకంగా వ్యవహరించసాగారు. ఈ క్రమంలో వారి శిక్షలను కూడ మన్నించివేశారు. వారితో

మృదువుగా మాట్లాడినారు. తెగల మధ్య ఉన్నటు వంటి భయాన్ని, ప్రభావాన్ని ముసల్మానుల శ్రేయస్సుకోసం ఉపయోగించారు. వారు రజి వారి తప్పులను క్షమించి వేశారు. వారితో మర్యాదగా వ్యవహరించారు. ఖైస్ బిన్ అబ్దే యఘూస్ మరియు అమర్ బిన్ మఅద్ది కరిబ్‌లతో కూడ ఈ విధముగానే వ్యవహరించారు. ఈ ఇరువురు అరబ్‌కు చెందిన వీరులు, మేధావులు. వారిని వృధా చేసుకోవడం అబూబకర్‌కు నచ్చలేదు. వారిని ఇస్లాంకే అంకితం చేయాలని చాలా ప్రయత్నించారు. అందుకే వారిని ఇస్లాం మరియు ధర్మభ్రష్టత్వ సందిగ్ధం మధ్యలో నుండి బయటికి తీసుకవచ్చారు. అబూబకర్ రజి అమర్ బిన్ మఅద్దిని విడిచి పెట్టారు. ఆ రోజు తరువాత అమర్ ఎన్నడు మరల ధర్మభ్రష్టత్వంను గూర్చి ఆలోచించలేదు. మరల ఇస్లాంను స్వీకరించిన తరువాత చాలా ఉన్నతముగా ఒక ముస్లిం జీవితాన్ని వారు జీవించారు. అల్లాహ్ కూడ వారికి సహాయంను అందించాడు. వారు ఇస్లామీయ విజయాలలో కీలక పాత్రను పోషించారు. ఖైస్ కూడ తాను చేసిన దానికి ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. అబూబకర్ రజి అతనిని కూడ క్షమించివేశాడు. అరబ్‌కు చెందిన ఈ ఇద్దరు వీరులను క్షమించడం వలన చాలా సుదూర ప్రాంతాల వరకు కూడ చాలా మంచి ప్రభావం పడింది. ఈ విధముగా హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టతను అవలంభించిన తరువాత వారిలో కల్గిన భయం మరియు అత్యాశకు గురై ఇస్లాంను స్వీకరించాలనుకున్న వారందరిని మరల ఏకం చేశారు. వారు రజి అష్అస్ బిన్ ఖైస్‌ను క్షమించారు. ఈ విధముగా సిద్దీఖ్ రజియల్లాహ్ అన్‌హు వారి హృదయాలను తెరిచారు, వారి మనస్సులపై ఆధిక్యతను సాధించారు. వీరందరు తరువాత కాలంలో ముసల్మానులకు సహాయకులుగా, ఇస్లామీయ ప్రభుత్వానికి శక్తిగా నిరూపించబడ్డారు. (సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, ఉర్దూ అనువాదం పుట 313-314).

అనగా ఏ విధముగా కూడ బలవంతం చేయలేదు. వారే మనస్ఫూర్తిగా ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ అబూబకర్ రజి పట్ల విధేయతతో నడుచుకుంటామని అంగీకరించారు.

హజ్రత్ ముహాజిర్ నజ్రాన్ నుండి లహ్‌జియ్యా ప్రాంతం వైపు బయలు దేరినారు. గుర్రపు సైనికులు ఆయా ప్రాంత ప్రజలను చుట్టుముట్టగా వారు అభయాన్ని కోరినారు. కాని ముహాజిర్ వారికి అభయాన్ని ఇవ్వకుండా నిరాకరించారు. అందువలన ఆయా ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయారు. వారిలో ఒక వర్గం హజ్రత్ ముహాజిర్‌తో అజీబ్ అనే ప్రాంతంలో యుద్ధానికి దిగింది. అజీబ్‌కూడ యమన్ దేశంలోని ఒక నగరం పేరు. హజ్రత్ ముహాజిర్ రజి గారి ఇతర గుర్రపు సైనికులు హజ్రత్అబ్దుల్లాహ్ రజి నాయకత్వంలో అఖాబీస్ మార్గంలో వారితో యుద్ధం చేశారు. ఓటమితో పారిపోతున్న ప్రతి శత్రువు ఆయా మార్గంలోనే హతమైపోయాడు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 299, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012). (ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 99)

యమన్ దేశంలోని అఅలాబ్ ప్రాంతంలో అక్ తెగవారు తిరుగుబాటు చేయగా వారిని అఖాబస్ అని పిలువసాగారు. ఏ మార్గంలో ఈ దుష్టులు, దుర్మార్గులతో యుద్ధం జరిగిందో ఆ మార్గంను తరువాత కాలంలో తరీఖుల్ అఖాబిస్ అని పిలుచుకోసాగారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 294-295, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

హజ్రత్ ముహాజిర్ రజి సనఅ చేరుకొను అంశంను గూర్చి ఈ విధముగా లిఖించబడి యున్నది. హజ్రత్ ముహాజిర్ అజీబ్ ప్రాంతం నుండి బయలుదేరి సనాఅ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ తరువాత వారు తిరుగుబాటుకు పాల్పడిన తెగలన్నింటిని కట్టడి చేయమని ఆదేశించారు. కావున వారిని ముసల్మానులు కట్టడిలోకి తీసుకొని వారిలో దుర్మార్గానికి పాల్పడిన ఏ ఒక్కరిని వీడకుండా అందరిని శిక్షించారు. ఎవరైతే తమ దుర్మార్గాలను ఒప్పుకొని ప్రాయశ్చిత్తం చేసుకుంటూ క్షమాపణలు కోరుకున్నారో వారిని క్షమించడం జరిగింది. కాని యుద్ధంచేసినవారిని, దౌర్జన్యం చేసిన వారిని మాత్రం క్షమించలేదు. ఇతరులందరిని క్షమించి వేశారు. వారితో గతంలో మాదిరిగానే మంచిగా వ్యవహరించసాగారు. వారు సంస్కరించ బడుతారనే నమ్మకాన్ని కూడ పెంచుకున్నారు.(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 299, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012) .

తదుపరి ప్రస్తావన వివరముగా ఉన్నందున ఈ ప్రస్తావనను ఇంతటితోనే ముగిస్తున్నాను. ఇన్షా అల్లాహ్ తాలా తరువాత ప్రస్తావించెదను.

**వాఖ్ఫీనే నౌ బాలల తరగతులు:**

మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. మూడవ ప్రపంచ యుద్ధాన్ని ఎదుర్కొవడం కోసం హుజూర్ అన్వర్ ఎలాంటి జాగ్రతలు పాటిస్తున్నారు?. మేము ఎలాంటి ముందు జాగ్రతలను పాటించాలి?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమునిచ్చారు. " మీరు నా జుమా ప్రసంగాలను వింటున్నారా?. నేను అనేక దేశాల గొప్ప గొప్ప నాయకులను ఉద్దేశించి ఇచ్చిన ప్రసంగాలు గలవు. వాటిలో నేను వారితో మనం ఎంతో వేగంగా మూడవ ప్రపంచ యుద్ధం వైపు పరుగెత్తుచున్నాము అని తెలిపాను. నేడు ప్రపంచీకులు మరియు ఇతర వర్గాలకు చెందిన వారు కూడ ఈ విషయాన్ని గూర్చి హెచ్చరిస్తున్నారు. ఇక ముందు జాగ్రత్తల విషయానికి వచ్చినచో ఈ విషయాన్ని గూర్చి నేను కొన్ని రోజుల క్రితమే వివరించాను. ఒకవేళ మూడవ ప్రపంచ యుద్ధము జరిగినచో పరమాణు యుద్ధం జరుగుతుంది. అందుకోసం సాధ్యమైనంత మేరకు అందుబాటులో ఉన్నటు వంటి వైద్యసేవలను ఉపయో గించుకోవాలి. హోమియోపతి మందులను కూడ సూచించడం జరిగింది. వాటిని ఉపయోగిస్తుండాలి. మరొక విషయమేమనగా కొన్ని రోజుల వరకు , రెండు మూడు నెలల వరకు సరిపడ నిత్యవసర సరుకులను ఇంట్లో జాగ్రత పర్చుకోవాలి. ఈ విషయంపై జమాఅత్‌లకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వంట సరుకులు సమకూర్చుకోవాలని సర్కులర్స్‌ను పంపించడం జరిగింది. గత 5, 6 సంవత్సరాలుగా నేను ఈ విషయమును గూర్చి హెచ్చరిస్తూ వస్తున్నాను. వివిధ సందర్భాలలో వీటి ఆవశ్యకత కూడ ఏర్పడవచ్చును. ప్రకృతి సిద్ధమైన తూఫాన్‌లు, సుడిగాలులు వంటివి కూడ రావచ్చును. ఈ విషయాలన్నింటిని దృష్టియందుంచుకోవాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: ముందు జాగ్రత చర్యలుగా మనం ఇవే చేయగలము. ఇక మిగిలిన విషయానికి వచ్చినచో అల్లాహ్‌యే కాపాడాలని దుఆలు చేయవలెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: యుద్ధాలు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సత్యనిదర్శమునకు భవిష్యవాణి ప్రకారమే జరిగినాయి. గతంలో రెండు ప్రపంచ యుద్ధాలు జరిగాయి. మీరు పుణ్యాత్ములుగా మారండి. మీరు సత్కార్యములు చేసినప్పుడే ఇలాంటి దహనాల నుండి కాపాడబడుదురు. అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకొనుము. ఫలితముగా అల్లాహ్ తాలా మిమ్ము కాపాడును. లేదా ఒకవేళ ఏదైన జరిగినచో చివరికి పరలోకం లోనైన అల్లాహ్ తాలా మీ పట్ల మంచిగా వ్యవహరించు స్థాయి వరకు రక్షించును. యుద్ధాలు జరిగినప్పుడు వాటి దుష్ప్రభావాలు తప్పకుండా బహిర్గతమవుతాయి. కావున వాటి నుండి కాపాడబడుటకు మనము సాధ్యమైనంత వరకు ముందు జాగ్రత్తలను పాటించాలి. రేడియేషన్ నుండి కాపాడబడుటకు మందులు గలవు. ఆకలితో అలమటించ కుండ ఉండుటకు కొంత మేరకు నిత్యవసర వస్తువులను బధ్రపర్చుకోవాలి. ఆపై అల్లాహ్‌ను ప్రేమించాలి. అన్నింటికన్న ముందు జాగ్రతచర్య ఇదియే.

తరువాత మరొక యువకుడు ఈ విధముగా ప్రశ్నించెను. అభివృద్ధి చెందినటు వంటి మన ముస్లిం దేశాలలో ప్రత్యేకముగా పేలుడులు ఎక్కువగా జరుగుతాయి. వాటి పర్యావసానంగా కొంత మంది పిల్లలు అనాథలుగా మారుతుంటారు. యూరప్ దేశాలలో అలాంటి పిల్లల సంరక్షణ బాధ్యతలు స్వయముగా ప్రభుత్వాలే చేపడుతాయి. కాని ముస్లిం దేశాలలో అలా చేపటడ్డం లేదు. ఫలితముగా ఆ బాలలు చెడు సహవాసాలకు అలవాటు పడిపోతుంటారు. అలా వారు చెడు సహవాసాలకు అలవాటు పడినచో తప్పుడు పనులు కూడ చేస్తుంటారు. అలాంటి వారిని గూర్చి సాధారణముగా అల్లాహ్ వారిని శిక్షించును, వారిని నరకంలో పడవేయును అనే ఆలోచనలు వస్తుంటాయి. వాస్తవానికి అందులో పిల్లల తప్పిదమేమి లేదు. వారి నుండి వారి తల్లిదండ్రులను దూరం చేసినప్పుడు ఆ సమయంలో వారు నిరపరాదులే అవుతారు కదా?.

అందుకు సమాధానముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ ఇలా తెల్పినారు: " అందుకే అల్లాహ్ తాలా అనాథల మంచి చెడులను చూడమని పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆదేశించాడు. పైగా అనాథ పిల్లలను తప్పుడు మార్గంలో నడిపించువారు కూడ పాపాత్ములు అనబడుదురు.

అందుకు వారికి శిక్ష కూడ లభిస్తుంది. మిగిలిన విషయానికి వచ్చినచో అల్లాహ్ తాలా కరుణా చాలా విస్తృతమైనది. ఒకవేళ పరిస్థితుల కారణంగా ఏ బాలుడి తప్పిదము లేకున్నచో అతనితో అల్లాహ్ తాలా ఏ విధముగా వ్యవహరించుననే విషయం మనకు ఎలా తెలుస్తుంది?. నేను ఇప్పుడే ఉదాహరణను కూడ ఇచ్చాను. బాహ్యాముగా మంచి పనులు చేయువారు స్వర్గానికి వెళ్ళుతారు, చెడు పనులు చేయు వారు నరకానికి వెళ్ళుతారు వంటి తీర్మాణాలు అల్లాహ్ తాలా చేయును. అల్లాహ్ కరుణా చాలా విస్తృతమైనది.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు: ఎంత మంది చెడు సహవాసాలు చేస్తున్నారు?. ఆ పరిసర ప్రాంతాలలో పెరిగి పెద్దవారైన వారిలో కొంత మంది మంచి వారిగా తయారవుతుంటారు. మరి కొంత మంది చెడ్డవారిగా తయార వుతుంటారు. యూరప్ వాతవరణంలో పెరిగే వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. ఇక్కడ అనాథాశ్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి, అనాథ పిల్లల విద్యాభ్యాసం కోసం వసతులు గలవు. అనాథలను మంచిగా చూసుకోవడం జరుగుతుంది. అంత మాత్రమున అక్కడ పెరిగిన వారిలో వంద శాతం మంచి పనులు చేసేవారు ఎందరు ఉంటారు. ఒకవేళ సత్కార్యముల ప్రామాణికమును అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరిస్తూ చూసినచో అందరు పుణ్యాత్ములే అని ఎక్కడ వ్రాసియున్నది?. కేవలం ధనము ఉన్నంత మాత్రమున పుణ్యులు కాలేరు కదా? రొట్టెలు దొరకడం పుణ్య కాదు కదా?. సత్కరించడం, శిక్షించడం అల్లాహ్ తాలా పని. ఆ విషయం గురించి మనకు తెలియదు. మనం తీర్మాణం చేయలేము. ఒకవేళ వారి ప్రమేయం లేకుండానే వారి చుట్టు ప్రక్కల వారు వారిని చెడగొట్టినచో అల్లాహ్ తాలా దయామయుడూ, వారిని పరలోకములో క్షమించవచ్చును. వారిని ఏ విధముగా క్షమించును? అనే విషయాన్ని మాత్రం అల్లాహ్ తాలాకే తెలుసును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రి హిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: మీరు యూరప్‌లో ఉన్నటు వంటి అనాథ శరణాలయాలను గూర్చి ఉదాహరణ ఇస్తున్నారు. అక్కడ ఉన్నవారందరు మంచివారే అవుతారని ఖచ్చితముగా ఎలా చెప్పగలరు?. వారిలో కూడ దొంగలు, బంధిపోట్లుగా మారవచ్చును కాదా!. ఒకవేళ ఇక్కడ అలాంటి వారు లేనిచో మరి ప్రభుత్వాలు ఇలాంటి చట్టాలను ఎందుకు రూపొందించారు. ఇక్కడ చట్టాలు రూపొందించారంటే ఇక్కడ కూడ చెడ్డవారు ఉన్నారని అర్థం. మరో విషయమేమనగా ప్రభుత్వాధికారుల దృష్టిలో ఉన్నటువంటి చెడుల ప్రామాణికము, అల్లాహ్ తాలా దృష్టిలో ఉన్నటువంటి చెడుల ప్రామాణికముల మధ్య తేడా ఉంటుంది. మీరు అనాథలను సంరక్షించుకోండి, వారిని పెంచుకోండి అని నిశ్చయముగా అల్లాహ్ తాలా ఆదేశించాడు. యుద్ధాల వలన మరల ఇతర కారణాల వలన మృతి చెందిన వారి పిల్లలు అనాథలుగా మిగిలిపోతారు. ఆ కాలంలో యుద్ధాలు జరుగేవి. అందుకోసమే ఇస్లాం ధర్మము ఆ కాలంలో ఎక్కువ పెళ్ళిల్లు చేసుకొమ్మని అనుమతినిచ్చింది. ఫలితముగా అనాథ పిల్లల సంరక్షణ బాధ్యతలు చేపట్టవచ్చును. వివాహ ఒక ఉద్దేశం కూడ అనాథ బాలల సంరక్షణ. అంతేగాని పురుషుడు తన కోరికలను తీర్చుకోవడం కోసం వివాహం చేసుకునేవారు కాదు. కోరికలు తీర్చుకోవడం కోసమే వివాహాలు చేసుకొమ్మని ఇస్లాం ఎక్కడ బోధించలేదు. ఇస్లాం కొన్ని నిబంధనలను నిర్ణయించింది. కొన్ని విధానాలను రూపొందించింది. ఆ నిబంధనలను దృష్టియందుంచుకొనియే వివాహానికి అనుమతినిచ్చింది. ప్రతి ఒక్కరికి నాలుగు నాలుగు వివాహాలు చేసుకోవడానికి అనుమతి లేదు. నేను ముసల్మానుడిని నాలుగు వివాహాలు చేసుకుంటాను అని, పైగా ఈ దేశ చట్టాలు ఈ విషయంలో చాలా చెడుగా ఉన్నాయని, నాలుగు వివాహాలు చేసుకొనుటకు నాకు అనుమతి నివ్వడం లేదని వాదించకూడదు. నాలుగు వివాహాలు చేసుకోవడానికి కారణాలు ఉండాలి. ఆపై వివాహ నిబంధనలు పూర్తికావాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: అనాథల సంరక్షణ బాధ్యతలను చేపట్టండని, వారిని మంచి చెడులను పట్టించుకోని వారిని నరకంలో పడవేయుదునని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో పదే పదే హెచ్చరించడం జరిగింది. అంతేగాని అనాథలను నరకంలో పడేస్తానని అల్లాహ్ తాలా ఎక్కడ కూడ తెలుపలేదు. అనాథలు చెడిపోవడానికి కారకులైన వారు నరకంలో వేయబడుదురు. అల్లాహ్ తాలా కరుణా తత్వం చాలా విశాలమైనది. అన్యారాధన చేయువారిని మాత్రమే క్షమించనని అల్లాహ్ తాలా తెల్పినాడు. మరోవైపు అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: ఒక సమయంలో నరకం పూర్తిగా ఖాళీ చేయబడును. అందుకే స్వర్గపు ఆనందాన్ని అందరు అస్వాదిస్తారు. కాని కొద్ది మోతాదులో మానవుడు తాను చేసిన తప్పులకు శిక్షను అనుభవించును. ఇక ప్రభుత్వాల బాధ్యత. వారి పరిసర ప్రాంతంలో ఉండే వారి బాధ్యత. అనాథలను సంరక్షించ వలసిన బాధ్యత చుట్టు ప్రక్కల వారిది. ఒకవేళ వారిని పట్టించుకోనిచో మా మంచి చెడులను పట్టించుకున్నవారే లేరు అని తెల్పుటకు వారి వద్ద ఒక కారణం ఉండును. బహుశా అల్లాహ్ తాలా వారి చెప్పిన కారణాన్ని స్వీకరించవచ్చును. కాని ఎవరైతే పట్టించుకోలేదో వారు చేప్పే ఏ కారణాన్ని కూడ అల్లాహ్ తాలా స్వీకరించకపోవచ్చును. అలాంటి వారు, వారి తప్పులకు తప్పకుండా శిక్షను అనుభవించెదరు. అల్లాహ్ తాలా ఆదేశాన్ని పరిశీలించినచో బాహ్యాముగా ఈ విషయమే అర్థమవుతుంది. ఇకపోతే మనం ఎవరిని గూర్చి ఖచ్చితముగా ఎలాంటి నిర్ణయాన్ని చెప్పలేము. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌ను పదే పదే చదువ వలెను. అనాథల మంచి చెడులను చూడాలని పవిత్ర ఖుర్ఆన్ పదే పదే హితోపదేశం చేస్తుంది.

మరొక యువకుడు ఈ విధముగా ప్రశ్నించెను. పర్యావరణ పరిరక్షణ విషయంలో అహ్మదియ్య జమాఅత్ ఎలాంటి పాత్రను పోషిస్తుంది?. అందుకు సమాధానముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు: ఖుద్దాముల్ అహ్మదియ్య వారు ఒక్క మొక్కను నాటి, లేదా లజ్నా ఇమా అల్లాహ్ వారు నాలుగు మొక్కలను నాటి, లేదా అన్సారుల్లాహ్ వారు మేము వాతవరణాన్ని పరిరక్షిస్తున్నామని భావిస్తుంటారు. ఇక్కడ ఉత్పన్నమగు ప్రశ్నేమిటంటే వేగంగా పెరుగుతున్న జనాభాకు అంతే స్థాయిలో భూమి కూడ కావాలి. వారికి భూమి కావలసి వచ్చినప్పుడు అడువులు, వృక్షాలు మొ॥ తగ్గిపోవడం సహజం. అడువుల శాతం తక్కువగా ఉన్నది. అందుకోసమే మెక్కలను నాటుటకు ఎక్కువగా ప్రయత్నించవలెను. అందుకే ఈ దేశాలలో సుమారు 30 నుండి 40 శాతం వరకు అడువులు ఉండాలని చెడుతుంటారు. కాని పాకిస్తాన్ లాంటి దేశంలో దొంగలు ఎక్కువగా ఉన్నందున, వారు అడువులను నరికి అమ్ముకొంటున్నారు గాని మొక్కలను నాటడం లేదు కావున ఆ దేశంలో దుష్ప్రభావాలు వెలువడుతాయి. అందుకే మనకు అందుబాటులో ఉన్నటువంటి సౌకర్యాల మేరకు మెక్కలను నాటండి, పచ్చదనాన్ని పెంచండి అని ఎక్కువ మంది ప్రజలకు సూచనలు చేయాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: ఇక మిగిలిన విషయానికి వచ్చినచో అభివృద్ధి చెందుతున్న కొద్ది ఇక్కడి రావలసి వచ్చినను ప్రజలు కార్లలో కూర్చొని వస్తుంటారు. కావున ముందుగా కార్బన్‌డైయాక్సైడ్‌ను తగ్గించే ప్రయత్నం చేయాలి. డచ్ ప్రజలు సైకిల్ తొక్కుతుంటారు. మీరు కూడ సైకిల్ తొక్కుటకు ఎక్కువగా ప్రయత్నించగలరు. మీరు కూడ ఎక్కడికైన ప్రక్కన వీధికి వెళ్ళవలసి వచ్చినను కార్లలో వెళ్ళుతుంటారు. పాకిస్తాన్ నుండి వచ్చేవారు ఎక్కువగా ఈ విధముగానే చేస్తుంటారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: మనం ఈ పనులే చేయగలం. మొదటిది ఎక్కువగా మొక్కలు

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

నాటాలి. అభివృద్ధి భిన్నముగా మన వద్ద పరిశ్రమలు లేవు. అందుకే ఇంతకు మించి మనం ఎలాంటి పాత్రను పోషించగలము.......... ఈ స్థాయి మేరకు జమాఅత్ ముఖ్య పాత్రను పోషిస్తుంది.

మరొక యువకుడు ఈ విధముగా ప్రశ్నించెను. వైఫల్యానికి సరైన అర్థమేమిటి?. లేదా ఈ ప్రపంచములో ఏ వ్యక్తిని వైఫల్యుడని అంటారు?. లేదా ఎవరు తమను తాము వైఫల్యుడని భావించుకొనును?.

ఇందుకు సమాధానమిస్తూ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ క్రింది పద్యపంక్తిని చదివి వినిపించారు.

నిరాశ, నిస్పృహలకు గురయ్యేవారు మరెవరో కాదు,

దైవ ఖడ్గపు పిడిని పట్టుకొను సామర్థ లేనివారే.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఈ విధముగా తెల్పినారు: అల్లాహ్ తాలాతో దుఆలు చేయండి. వైఫల్యత అంటే ఏదో కాదు. నిరాశ చెందడమే వైఫల్యము. మానవుడు తన శక్తి మేరకు పూర్తిగా ప్రయత్నించవలెను. ఆపై సాధ్యమైనంత మేరకు దుఆలు చేయవలెను. ఆ తరువాత ఫలితాలను అల్లాహ్‌కు వదిలివేయవలెను. అల్లాహ్ తాలా అభీష్టము మేరకే జరుగునని భావించాలి. అప్పుడే నిరాశకు గురికారు. నిరాశయే పెద్ద అపజయము. మనకు ఏది మంచిది అనే విషయం అల్లాహ్ తాలాకే బాగుగా తెలియును. వైఫల్యానికి సరైన అర్థం ఏముంటుంది?. మీరు కోరుకున్న ప్రతీది మీకు లభించాలని మీరు భావిస్తుంటారు. ఆపై మీరు అందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటారు. వాటి నిబంధనలను కూడ పూర్తి చేస్తుంటారు. అందుకు తగినంతగా శ్రమిస్తుంటారు. ఆ శ్రమతో పాటు దుఆలు కూడ చేస్తుంటారు. ఒక విశ్వాసి కూడ ఈ విధముగానే ఆలోచించాలి. కాని ఒక నాస్తికుడు కేవలం శ్రమిస్తుంటాడు. అంత మాత్రమునే అతనికి అతని ప్రతిఫలము లభిస్తుంది. కాని ఒక విశ్వాసి కేవలం శ్రమించినంత మాత్రమునే అతనికి ప్రతిఫలము లభించదు. అతని శ్రమలో దేవున్ని కూడ భాగస్వాముడిని చేయాలి. లేదా నేను దేవున్ని విశ్వసించను, నేను ఒక నాస్తికుడిని అని ప్రకటించుకోవాలి. కావున ఒక వ్యక్తి అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత అల్లాహ్‌ను విశ్వసిస్తూ శ్రమించ వలసి ఉంటుంది. ఆ తరువాత దుఆలను కూడ చేయవలసి ఉంటుంది. దుఆలు చేసిన తరువాత, శ్రమించిన తరువాత కూడ ఫలితాలు అనుకూలముగా రానిచో అల్లాహ్ తాలాయే అది మన కొరకు మంచిది కాదనే ఆలోచనను మన హృదయంలో కల్గించును. లేదా ఏది జరిగిన నా మంచికే జరుగుతుందనే ఒక తృప్తిని కల్గజేస్తుంటాడు. ఇలా చూసినచో నిరాశయే కలుగదు. అందుకే వైఫల్యానికి సరైన అర్థం గణితపు ఫార్ముల లాగా చెప్పలేము. మొత్తానికి నిరాశకు గురి కావద్దు. పూర్తి స్థాయిలో శ్రమించాలి. మీ శక్తి సామర్థ్యాలను, మీ తెలివి తేటలను, మీ సదుపాయాలను అన్నింటిని ఉపయోగించాలి. ఆ తరువాత దుఆలు చేయాలి. ఆ తరువాత అల్లాహ్ తాలాపై భారాన్ని వేయాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో వఖ్ఫీనే నౌ బాలల తరుగతుల కార్యక్రమం రాత్రి 8 గంటలకు ముగిసింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదువించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ గారు తమ నివాసానికి వెళ్ళారు.

**(అక్టోబర్ 1, 2019 మంగళవారము)**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 6 గంటలకు మస్జిద్ బైతున్నూర్‌కు వచ్చి ఫజర్ నమాజ్ చదువించారు. నమాజ్ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు. ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయానికి వెళ్ళి ఉత్తరాలు వాటి ప్రత్యుత్తరాలు మరియు నివేదికలు పరిశీలించి వాటికి చెందిన మార్గదర్శకాలు, సూచనలు ఇస్తూ హుజూర్ అన్వర్ గారు తమ కార్యాలయ బాధ్యతలు చేపట్టసాగారు.

**కుటుంబాల పరిచయాలు:**

కార్యక్రమము ప్రకారం ఉదయం 11 గంటలకు, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినిస్రిహిల్ అజీజ్ గారు బైతున్నూర్ చేరుకొని వివిధ కుటుంబాలతో భేటి మరియు పరిచయాలకు అనుమతినిచ్చారు. కావున నేటి ఉదయపు వేళ 37 కుటుంబాలకు చెందిన 140 మంది సభ్యులకు తమ ప్రియతమ నాయకుని మర్యాధ పూర్వకముగా కలుసుకొను భాగ్యము లభించినది. ప్రతి కుటుంబీకులు కుటుంబ సమేతముగా హుజూర్ అన్వర్ గారితో కలసి ఫోటో దిగు భాగ్యమును పొందినారు. ఆ సందర్భములో హుజూర్ అన్వర్ గారు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. పిన్న వయస్సు బాల బాలికలకు చాక్లెట్‌లు ఇచ్చారు. హుజూర్ గారిని కలుసు కొనుటకు వచ్చిన ఈ కుటుంబాలు హోలెండ్ జమాఅత్‌కు చెందిన వివిధ ప్రాంతాలకు చెందినవి.

నేడు హుజూర్ గారిని కలుసుకున్న కుటుంబాలలో అధికులు పాకిస్తాన్ నుండి హోలెండ్‌కు వలస వచ్చి నివాసం ఏర్పర్చుకున్నవారే. వీరు తమ జీవితంలో మొదటి సారి తమ ప్రియతమ నాయకుడిని కలుసుకొను భాగ్యమును పొందినారు. వారందరికి వారి జీవితంలో నేటి రోజు ఎంతో శుభప్రదమైనదని, తమ ప్రియతమైన నాయకుడిని అతి సమీపంలో నుండి చూచునట్టి భాగ్యము లభించదని వీరందరు ఎంతో సంతోషించారు. వారు తమ నాయకుని వద్ద గడిపిన ఆ కొన్ని క్షణాలు వారి జీవితం మొత్తానికి ప్రాణాధారముగా నిలిచాయి. వారిలో ప్రతి ఒక్కరు శుభములను తమతో పాటు తీసుకుంటూ బయటికి వచ్చారు. ప్రతి ఒక్కరు తమ ప్రియతమ నాయకుని ఆశీర్వాధములు పొందారు, మనస్సు తృప్తిని పొందారు, చూడాలనే ఆత్రుతతో కూడిన దాహాన్ని సేద తీర్చుకున్నారు. ఆ కొన్ని శుభప్రదమైన క్షణాలే వారి సేదను శాశ్వతముగా తీర్చాయి.

ఒక కుటుంబీకులు హుజూర్ అన్వర్ గారిని కలుసుకొని బయటికి వచ్చినప్పుడు వారి పిల్లల కన్నులలో కన్నీరు కారుచుండెను. ఆనందభాష్పాలు రాలుచుండెను. హుజూర్ అన్వర్ గారు ఇచ్చిన పెన్నులు చేతులో పట్టుకొని ఉన్నారు. ఆ కన్నీరు వారి కొరకు జీవితం. అవే జీవితపు పానియం. వాటి ద్వారానే వారి ఆధ్యాత్మికతతో పాటు, ప్రాపంచికత కూడ చక్కదిద్దును. ఆ కన్నీరు, ఆ శభప్రదమైన క్షణాలు వారి హృదయంలో పదిలపర్చుకొని తాము తమ జీవిత పరమార్థమును పొందామని, వారి సంతానం కూడ ఆ శుభముల నుండి ప్రయోజనం పొందినదని భావించారు.

ఈ కార్యక్రమము మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినిస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

అల్‌మేరే నగరంలో "మస్జిద్ బైతుల్ ఆఫియత్ " ప్రారంభోత్సవం.

నేటి కార్యక్రమములో భాగముగా అల్ మేరా నగరంలో మస్జిద్ బైతుల్ ఆఫియత్ ప్రారంభోత్సవము ఉండెను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సాయంత్రం 4:30లకు తమ నివాసం నుండి బయటికి వచ్చారు. ఆ తరువాత నన్ స్పేయిట్ నుండి అల్ మేరే నగరానికి బయలు దేరినారు.

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్
SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

నన్ స్పేయిట్ నుండి అల్ మేరే నగరానికి  మధ్య దూరం 50 కిలో మీటర్లు.

అల్మేరే నగరం ఫ్లేవోలాండ్  రాష్ట్రంలో గలదు. ఈ నగరాన్ని 1971లో సముద్రపు ఒక అంచును మట్టితో నింపి జనావాసాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. 49 సం॥ క్రితం ఇక్కడ కేవలం సముద్రమే ఉండెను. కాని నేడు అది ఒక అందమైన నగరముగా మార్చబడింది. ఈ నగరంలో సుమారుగా ఒక లక్ష 84వేల మందితో నిండి యున్నది. ఇక్కడి లేస్టడ్ ప్రాంతంలో  2007లో జమాఅత్ స్థాపించబడింది. నేడు జమాఅత్‌కు ఇక్కడ మస్జిద్ నిర్మించుకునే అదృష్టం లభించింది.

సుమారు 50 నిమిషాల ప్రయాణం తరువాత 5:20ని॥లకు  హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు  మస్జిద్ బైతుల్ ఆఫియత్ చేరుకున్నారు.  జమాఅత్ సభ్యులు  స్త్రీలు, పురుషులు  ఎంతో ఉత్సాహంతో  తమ ప్రియతమ నాయకుడికి స్వాగతం పలికారు. బాలికలు హాలెండ్‌కు చెందిన జాతీయ జెండాను పట్టుకొని, స్వాగతపు పద్యాలు పాడుతూ తమ ప్రియతమ నాయకుడిని స్వాగతిస్తున్నారు. నలువైపుల ఒక ఆనందమైయ వాతవారణం నెలకొన్నది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా కారులో నుండి బయటికి రాగానే అల్ మేరే జమాఅత్ సదర్ గొ॥ హనీఫ్ అహ్మద్ గారు,  సఫీర్ అహ్మద్ సిద్ధిఖీ ముభల్లిఘ్ సిల్‌సిలా గారు హుజూర్ అన్వర్ కు స్వాగతం పలికారు. హుజూర్ అన్వర్ తమ చేతిని పైకి ఎత్తుతూ అస్సలాము అలైకుం అన్నారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు మస్జిద్‌లోకి ప్రవేశించే ముఖద్వారపు గోడకు అమర్చినటు వంటి ఫలకరాయిపై ఉన్నటు వంటి పరదాను ప్రక్కకు జరిపి ఆ తరువాత దుఆ చేయించారు. దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌లో ఉన్నటు వంటి పురుషుల భాగంలోకి చేరుకున్నారు. ఆ తరువాత నమాజ్ జుహర్ మరియు అసర్‌లను కలపి చదువించారు. అలా ఆ విధముగా ఆ మస్జిద్ యొక్క ప్రారంభోత్సవం జరిగింది.

నమాజ్‌ల తరువాత  హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు  గ్రంథాలయపు ప్రాంగణములోకి చేరుకొని ప్రెస్ కాన్ఫరెన్సను ప్రారంభించారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బనస్రిహిల్ అజీజ్ గారు రాకముందే ఎలాక్ట్రానిక్, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాకు చెందిన ప్రతినిధులు  గ్రంథాలయ ప్రాంగణంలోకి చేరుకొని హుజూర్ గారి రాక కోసం ఎదురు చూడసాగారు.

**ప్రెస్  కాన్ఫరెన్స్:**

నేటి ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో  హాలెండ్‌కు చెందిన జాతీయ పత్రిక డె వాల్క్ స్కారంట్ ప్రతినిధి, రిజనల్ ఆన్‌లైన్ పత్రిక జోల్లే న్యూస్‌కు చెందిన ప్రతినిధి, ప్రాంతీయ టీ.వి చానల్ ఓమ్‌రోప్ ఫ్లేఓలాండ్‌కు చెందిన జర్నలిస్ట్ మరియు యూరో టైమ్స్ బెల్జియమ్ ప్రతినిధులతో పాటు ఇతర అన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

అందరి కన్న  ముందుగా డె వాల్క్ స్కారంట్ ప్రతినిధి అయినా మిష్టర్ బెన్ వాన్ రైజ్ గారు అల్మేరే మస్జిద్ ప్రారంభోత్సవంను పురస్కరించుకొని అభినందనలు తెల్పారు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా  బినస్రిహిల్ అజీజ్ గారు వారికి కృతజ్ఞతలు తెల్పినారు.  ఆ తరువాత ఆ పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించెను.  పాకిస్తాన్‌లో  అహ్మదియ్య జమాఅత్‌కు మస్జిద్ నిర్మించడం సాధ్యమవుతుందా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధాన మిచ్చారు. ఇస్లామీయ సాంప్రదాలను పోలినట్టి ఏ పనినైన చేయుటకు పాకిస్తాన్ చట్టాలు మాకు అనుమతిన్వివవు. అందుకే అక్కడి చట్టాల ప్రకారం మేము పాకిస్తాన్‌లో మస్జిద్‌లను నిర్మించలేము. అంతేగాకా ఈ చట్టము రూపొందించుటకు ముందు నిర్మించినటు వంటి మస్జిద్‌లను కూడ నేడు మేము మస్జిద్ అని పిలువకూడదు.

ఆ పాత్రికేయుడే మరల ఇలా ప్రశ్నించెను: పాకిస్తాన్‌లో గత సంవత్సరం నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నూతన ప్రభుత్వం  అల్పాసంఖ్యాక మతస్థులకు ప్రయోజనం చేకూర్చవచ్చునని అనేకులు భావిస్తున్నారు. మరి కొందరు ఈ ప్రభుత్వం ఏ పనిని చేయాలన్న సమస్యలను  ఎదుర్కొవలసి ఉంటుంది. ఎందుకనగా ఈ ప్రభుత్వాన్ని సమర్థించువారు అల్పా  సంఖ్యాక మతస్థులకు వ్యతిరేకభావాలను కల్గి ఉన్నారని అంటున్నారు. కావున ఇప్పుడున్న ప్రభుత్వం మరియు పాకిస్తాన్‌లో మత స్వాతంత్ర్యమును గూర్చి మీ అభిప్రాయము ఏమిటి?.


అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు: ఒకవేళ మీరు పాకిస్తాన్ ప్రజల మనోభావాలను చూసినచో పాకిస్తానీయులు గొప్ప ధార్మిక వేత్తలని భావిస్తున్నట్లుగా మీరు గుర్తించెదరు. ఈ కారణం చేతనే పాకిస్తాన్ ప్రజలు పేరు మోసిన ఉలామాలు లేదా మౌల్వీలను అనుసరిస్తున్నారు. మస్జిద్‌ల పీఠాధి పత్యం ఉన్నటువంటి ఈ మౌల్వీల చేతిలో వాస్తవానికి ఎలాంటి రాజకీయ శక్తి లేకున్నను వారు తలచుకున్నచో ప్రజలను రోడ్లపైకి తీసుకరాగలరు. అందుకే అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినను వారు ముందుగా లెబరల్ అని ప్రకటించుకున్నప్పటికి ఆయా ప్రభుత్వాధికారులు మౌల్వీలకు భయపడు తుంటారు. ఎందుకనగా మౌల్వీలు తలచుకున్నచో ప్రభుత్వాలకు వ్యతిరేకముగా ప్రజలను రోడ్లపైకి తీసుకరాగలరు. అందుకే మౌల్వీల భయం ఉన్నంత వరకు వారు అనుకున్నది ఏదియును సాధించలేరు.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించాడు. మీరు పాకిస్తాన్ వెళ్ళగలరా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. హాఁ నేను పాకిస్తాన్‌కు వెళ్ళ గలను, కాని అక్కడ పూర్తిగా మౌనంగా ఉండాలనే నిబంధనతో వెళ్ళగలను. అక్కడి వెళ్ళినచో నేను ముసల్మానుడిని అని ప్రకటించుకోకూడదు. అంతేగాకుండా ఇస్లామీయ బోధనలకు చెందిన ఏ పనిని నేను చూయకూడదు. కావున అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు ఒక మార్గదర్శకుడిగా నేను ఆ దేశానికి వెళ్ళలెను. ఒకవేళ అక్కడి చట్టాలకు లోబడి నేను మౌనంగా ఉండవలసి వచ్చినచో నేను అక్కడికి వెళ్ళి ఏం ప్రయోజనము?.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. అక్కడి పరిస్థితులను మెరుగు పర్చుటకు మీ దృష్టిలో ఏమైన విధానాలు ఉన్నాయా?.  అందుకు  హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లు సమాధాన మిచ్చారు. అహ్మదీయులను ముస్లిమేతరులుగా ప్రకటించు చట్టం ఆ దేశంలో ఉన్నంత వరకు, ఆ చట్టం ఏ మంటున్నదనగా, చట్టం ప్రకారముగా, రాజాంగ బద్ధముగా, అహ్మదీయులు ముస్లింలు కారు. మరియు ఆ చట్టానికి  జియా ఉల్ హఖ్ మార్షల్ చట్టము రెజీమ్ తోడైనది. దీని వలన ఆక్కడి చట్టం ఇంకా కఠినముగా మారింది. అక్కడ మేము అస్సలాము అలైకుం అనకూడదు, మా మస్జిద్‌లను మస్జిద్ అని పిలువకూడదు. నేను ముందుగా తెల్పినట్లుగా  అక్కడ ఏ విధముగాను, ఏ సంకేతముగాను తాను ముసల్మానుడిని అనే భావాలను బహిర్గతం చేయకూడదు. అందుకే ఇలాంటి చట్టాలు ఉన్నంత వరకు అక్కడ అభివృద్ధి చెందుతుందనే నమ్మకాన్ని ఏ విధముగాను కల్గి ఉండలేము.  ప్రస్తుతం ఉన్నటువంటి ఏ రాజకీయ పార్థికి గాని, లేదా ప్రభుత్వానికి గాని ఆ చట్టాన్ని రద్దు చేసే ధైర్యం లేదు.

ఆ తరువాత రిజనల్ ఆన్‌లైన్ పత్రిక జ్వెల్లో న్యూస్ పాత్రికేయుడు గొ॥ రేన్ తునింగా గారు ఈ విధముగా ప్రశ్నించారు. ఇక్కడ హాలెండ్‌లో ఉన్నటు వంటి అహ్మదీయులను గూర్చి మీ అభిప్రాయమేమిటి?.  అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. ఇక్కడ హాలెండ్‌లో ఉన్నటు వంటి అహ్మదీయులలో అధికులు రాజకీయ పరంగా ఆశ్రయం పొందుటకు వచ్చినవారే. అనగా పాకిస్తాన్ నుండి ఈ దేశానికి వలస వచ్చినవారే. వీరే గాకుండా మరి కొందరు సెరినామ్‌కు చెందిన అహ్మదీయులు



కూడ ఉన్నారు. వీరు గతంలో డచ్ కాలని వలన ఇక్కడికి వచ్చారు. కాని ఎక్కువ మంది అహ్మదీయులు మాత్రం పాకిస్తాన్ నుండి వచ్చి ఇక్కడ ఆశ్రయం పొందిన వారే. మొత్తానికి అహ్మదీయులు ఇక్కడికి రావడానికి గల ముఖ్య కారణం ఇక్కడి ప్రభుత్వం మాకు మా ధార్మిక భావ స్వేచ్చను కల్పించాయి. ధార్మిక విధానాలపై ఆచరించుటకు, ఇక్కడ తమ మత ప్రచారం చేసుకొనుటకు అనుమతినిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ ఉన్నటు వంటి అహ్మదీయులలో అనేకులు పాకిస్తాన్‌కు చెందినవారే. ఇక భవిష్యత్తును విషయంనకు వచ్చినచో అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను ప్రజలకు పరిచయం చేస్తూ, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను వ్యాపింపజేయు ఉద్దేశంతో అవతరించారు. ఆ స్వచ్ఛమైన బోధనలు ప్రేమా, శాంతి, సౌభ్రాంతుత్వం. ఈ అంశాలపైనే మేము ప్రచారం చేస్తుంటాము. ఈ కారణం చేతనే కొన్ని సందర్భాలలో కొంత మంది డచ్ వారు కూడ జమాఅత్‌ను స్వీకరిస్తుంటారు. ఒక విధముగా చూసినచో ఇప్పుడు ఉన్నటు వంటి హాలెండ్ జమాఅత్‌కు అధ్యక్షులు కూడ డచ్ దేశానికి చెందినవారే.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఈ విధముగా తెల్పినారు: ధార్మిక విషయంలో ఎలాంటి ఒత్తిడి లేదని పవిత్ర ఖుర్ఆన్ బోధిస్తుంది. మరోవైపు ఏది మంచిది, ఏది చెడ్డది అనే విషయాన్ని ప్రజలకు విడమర్చి చెప్పమని ఆదేశిస్తుంది. ఒక ధార్మిక సంస్థ సభ్యుడిగా, ఒక ధార్మిక వ్యక్తిగా మేము మా ధర్మమును గూర్చి ప్రచారం చేయడం మా బాధ్యత. నచ్చిన వారు ఈధర్మమును స్వీకరించవచ్చును. ప్రజలు స్వీకరించెదరనే నమ్మకం మాకు ఉంది. కేవలం హాలెండ్‌లోనే కాదు. పూర్తి పశ్చిమ దేశాలకు చెందిన ప్రజలు తప్పకుండా స్వీకరించెదరు, వీరు కానిచో వీరి వారసులు లేదా వారి వారసులు ఇస్లాంను స్వీకరించెదరు. ప్రజలు ఇస్లాంను స్వీకరిస్తారనే విషయంలో, తమ నిజమైన సృష్టికర్త సాన్నిహిత్యం పొందుటకు వచ్చెదరనే నమ్మకం మాకు ఉంది.

వారి తరువాత మరోక ప్రాంతీయ టీ.వి చానల్ ఓమ్ రోప్ ఫ్లేఓలాండ్‌కు చెందిన పాత్రికేయుడు గౌ॥ మెన్నో హెూనేబర్ గారు ఇట్లు ప్రశ్నించెను. ఈ రోజు మీకు చాలా ఆనందకరమైన రోజై ఉండవచ్చును?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. మీరు నిజమే చెప్పారు. మేము ఏ రోజు మస్జిద్ ప్రారంభోత్సవం చేసిన కూడ ఆ రోజు మాకు చాలా ఆనందమయముగా ఉంటుంది. నేటి ప్రసంగంలో కూడ నేను ఈ మస్జిద్ ప్రారంభోత్సవంను గూర్చి నా భావాలను, అభిప్రాయాలను వెల్లడించాను.

మరల ఈ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. మీరు మస్జిద్‌ను పూర్తిగా సందర్శించారా?. మస్జిద్‌ను గూర్చి మీ అభిప్రాయమేమిటి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానము నిచ్చారు. ఇప్పటి వరకు నేను ఈ నిర్మాణాన్ని పూర్తిగా సందర్శించలేదు. నేను కేవలం పైన ఉన్నటు వంటి మస్జిద్ ప్రాంగణంలోకే వెళ్ళాను. ఆ ప్రాంగణం చాలా బాగుంది. మొత్తానికి మా సదుపాయాల దృష్ట్యా మేము చాలా పెద్ద మస్జిద్‌ను నిర్మించలేము. పైగా కౌన్సిల్ కూడ మాకు పెద్ద మస్జిద్‌ను నిర్మించుటకు అనుమతినిచ్చేవారు కాదు. మేము ఈ ప్రాంతములో మస్జిద్ నిర్మాణం ప్రారంభించినప్పుడు మా జమాఅత్ సభ్యుల సంఖ్య తాలా తక్కువగా ఉండెను. కాని ఈ సంఖ్య పెరుగుతుందనే విషయం నాకు ఇక్కడికి వచ్చిన తరువాతే తెలిసింది. కావున ఒకవేళ అందరు ఇక్కడే ఏకమైనచో బహుశా సామూహిక నమాజ్ కొరకు ఈ మస్జిద్ సరిపోక పోవచ్చును. మొత్తానికి మస్జిద్ మాత్రం చాలా అందముగా ఉన్నది. ప్లానింగ్ ప్రకారముగా కూడ బాగుంది. ఈ మస్జిద్ మీకు ఎలా అనిపిస్తుంది? ఈ మస్జిద్ మీ ఆర్కిటెక్చర్ డిజైన్‌కు అనుగుణముగా ఉందా ? అనే మీ ప్రశ్నలకు బహుశా నేను సమాధానము ఇవ్వ వలసి ఉండాలి అనుకుంటాను.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. మీరే స్వయముగా వచ్చి ప్రారంభోత్సవం చేయునంత ప్రాముఖ్యత ఈ మస్జిద్‌కు అంతగా ఏమి ఉంది?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. ఈ ప్రాంతములో తక్కువ సంఖ్యతో కూడిన ఒక చిన్న మా సంస్థ గలదు. అప్పుడప్పుడు నేను ఇక్కడికి వస్తుంటాను. చాలా కాలం తరువాత అల్లాహ్ తాలా మాకు ఒక నూతన మస్జిద్‌ను నిర్మించుకునే భాగ్యాన్ని కల్పించాడు. అందుకే ఇక్కడి జమాఅత్ సభ్యులు నేనే వచ్చి స్వయముగా మస్జిద్ ప్రారంభోత్సవం చేయాలని కోరుకున్నారు.

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటణ నివేధిక:-**

**(26 జూన్ 2013, బుధవారం)**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: నేను ముందుగా తెల్పినట్లుగా ఈ మస్జిద్‌కు బైతుల్ హంద్ అని నామకరణం చేశాము. దీని అర్థమేమనగా చాలా ఎక్కువగా ప్రశంసించబడినది. అల్లాహ్ తాలాయే ఎక్కువగా ప్రశంసించబడుటకు అర్హుడు. 5 పూటల నమాజ్‌లోని ప్రతి ఒక్క రకాత్‌లో అల్ హంద్ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ అనే సూక్తిని పఠించమని మమ్ములను ఆదేశించడమైనది. అనగా సకల లోకాల సంరక్షకుడికే ఆ సకల సంకీర్తనలు అని అర్థం. అతడు ముసల్మానులకు సంరక్షకుడు, క్రైస్తవులకు సంరక్షకుడు, యూదులకు సంరక్షకుడు. హైందవులకు కూడ సంరక్షకుడు. మానవులందరి సంరక్షకుడు అతడు ఒక్కడే. అట్టి సంరక్షకుడిని ప్రశంసించునప్పుడు మనకు మానవ సామర్థ్యముల విలువలు కూడ తెలుస్తాయి. 5 పూటల నమాజ్‌లో ప్రతి రకాత్‌లో మనం అతనిని పదే పదే ప్రశంసించునప్పుడు ఈ ప్రశంస మనకు ప్రతి మానవున్ని గౌరవించాలి, మర్యాదించాలి అనే అంశాలవైపు శ్రద్ధను చూపుతుంది. ఈ కారణం చేతనే ఇన్షా అల్లాహ్ తాలా ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇక్కడి నుండి మానవ జాతి పట్ల గల ప్రేమాభిమానాలకు ఒక నూతన మార్గం తెరుచుకుంటుంది. ఎందుకనగా ఈ మస్జిద్ ఇక్కడికి వచ్చే వారికి 5 సమయాలలో ఈ విషయాన్నే అనగా ఈ మస్జిద్ నిర్మాణంలో ఇక్కడి నాగరీకులు కూడ తోడ్పడ్డారు. ఎలాంటి అభ్యంతరాలను తెలుపలేదు అని గుర్తు చేస్తుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: ప్రతి ధర్మం అల్లాహ్ తాలా వైపు నుండి అవతరిస్తుంది అని అల్లాహ్ తాలా తెల్పినాడు. కావున మతాలన్నియు అల్లాహ్ వైపు నుండే అవతరించాయి అని ఒక స్వచ్ఛమైన, నిజమైన ముసల్మానుడు నమ్ముతాడు. అందుకే ఇతర మతాలను ద్వేషించవలసిన అవసరంగాని, ఒకరి మనోభావాలను మరొకరు కించపర్చుకోవలసిన అవసరంగాని లేదు. ఒకరు మరొకరి విశ్వాసాలను అవమానించుకోవలసిన అవసరం అంతకన్న లేదు. వాస్తవానికి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. అన్ని మతాల వారితో రండి చూడండి! మన ఇరువురి మతాలలో మనలను ఏకం చేయునట్టి ఒక అంశం తప్పకుండా ఉంటుంది. అదే దేవుని ఉనికి. మనమందరం అతని ప్రాణులమే. అతనినే మన మందరం ఆరాధిస్తుంటాము. అదే విధముగా ఒక వాక్యం, ఒక వాక్కుపై మన మందరం ఒకటి కావలసియున్నది. అది కూడ దేవుని ఉనికియే అని వారిని ఆహ్వానించుము. ఒకవేళ అన్ని మతాలవారు ఈ అంశాన్ని అనగా దేవుడు ఒక్కడే, అతడే మన అందరిని సృష్టించాడు, అతడు తన ప్రాణులను సృష్టించిన తరువాత వారి జీవనానికి కావలసిన అన్ని అవసరాలను, సంరక్షణకు కావలసిన సామాగ్రిని అంతయు అతడే ఏర్పాటు చేశాడు అని దృష్టిలో ఉంచుకున్నట్లైయితే పరస్పరం ద్వేషించుకోవలసిన అవసరమే ఏర్పడదు. కావున ఈ ఆదేశాను సారం ఒక నిజమైన ముసల్మానుడు, ఒక నిజమైన అహ్మదియ్య ముసల్మానుడు అన్ని మతాల వారిని గౌరవించుతాడు, అన్ని మతాల వారికి మర్యాదనిస్తాడు. ఇలా గౌరవించుకోవడం, మర్యాదను ఇచ్చిపుచ్చుకోవడం చేసినచో, ఒకరి మనోభావాలను మరొకరు, ఒకరి విశ్వాసాలను మరొకరు దెబ్బతీయకుండ ఉన్నచో ఇంటిగ్రేషన్ సమస్యయే తలెత్తదు. మేము ఇతర దేశాల నుండి వచ్చిన అహ్మదీయులం, ఇతరుల దేశాలలో ఉండే అహ్మదీయులం, పరస్పరం కలిసి ఉండలేము అనే భావనయే ఏర్పడదు. మీరు చూస్తుంటారు, నా కన్న ముందు కూడ గౌరవనీయులు కూడ ఈ ప్రాంతంలో అహ్మదీయులు మాలో ఒకరిగా మాతో మమేకమై ఉన్నారని, అహ్మదీయ సభ్యులు మా సమాజంలో భాగమైపోయారని తమ ఉపన్యాసాలలో తెలిపారు. ఒక నిజమైన అహ్మదీయుడి యొక్క గుర్తింపు మరియు ప్రత్యేక కూడ ఇలాగే ఉంటుంది.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: కావున ఇక్కడ మస్జిద్ నిర్మించబడినచో ఏం జరుగుతుందో అని ఒకవేళ ఎవరైన భయపడుచున్నచో ఇన్షా అల్లాహ్ తాలా మస్జిద్ నిర్మాణం జరిగిన తరువాత ఆ భయాందోళనలన్నియు దూరం అవుతాయని నేను తెల్పుచున్నాను. కొందరు వ్యతిరేకించారని, వ్యతిరేకించిన వారు చాలా తక్కువ సంఖ్యలోనే ఉన్నారని కూడ తెలిపారు. ఒకవేళ ఎవరికైన ఇలాంటి భయాందో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 01 SEP 2022 Issue No. 35.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ళనలు ఉన్నచో, ఏదైన చింతన ఉన్నచో, ఏదైన సమస్య తలెత్తవచ్చునని భయపడుచున్నచో అహ్మదీయులు గతంలో కంటే ఎక్కువగా కలిసి మెలసి ఉంటారని, మీ చింతనలను, బాధలను దూరం చేస్తారని నేను స్పష్టముగా తెల్పుచున్నాను. కేవలం సమస్యాత్మక చింతనను దూరం చేయడమే కాదు, ఇతరుల సమస్యలన్నింటిని దూరం చేయడమే మా ముఖ్యోద్దేశం. గౌరవనీయులైన అతిథులు తమ ప్రసంగాలలో ఎక్కడ సమస్యలు ఉత్పన్నమవుతాయో అనే భయం వారిలో కల్గిందని చెప్పారు. కావున మేము కేవలం అటి సమస్యల భయాన్ని పారద్రోలడమే కాకుండా సమస్యలను కూడ దూరం చేస్తాము. ఏ సమయంలోనైన, ఏ మానవునికైన ఎలాంటి సహాయం కావాలన్న వారు ఏ మతానికి ఏ కులానికి చెందిన వారు అని చూడకుండా వారికి సహకరించుటకు ఎల్లప్పుడు ముందుకు వచ్చేదము. కావున ఇక్కడి నాగరవాసులందరు కూడ ఈ మస్జిద్ శాంతి సామరస్యతలను, ప్రేమాభిమానాలను వ్యాపింపజేయు మార్గంను తెరుస్తుందని గట్టిగ నమ్మవలెను.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: ప్రజల నడవడిక ద్వారా వారి వ్యక్తిత్వం, వారి ఆచరణల ద్వారా వారి స్వభావం తెలుస్తాయని సాధారణముగా చెప్పుకుంటారు. కాని మా ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాకు ఇంతకన్న గొప్ప ఆదేశాన్నే ఇచ్చారు. కావున ప్రతి అహ్మదీయుడు ఆ ఆదేశాన్ని దృష్టియందు ఉంచుకోవాలి. ఆ ఆదేశమేమనగా ఆచరణలు సంకల్పంపై ఆధారపడి ఉంటాయి. కొన్ని సార్లు మానవుడు ప్రదర్శనకారి తనం కొరకు కూడ కొన్ని మంచి పనులు చేస్తుంటాడు. కాని అతని ఉద్దేశంలో మాత్రం చెడు ఉంటుంది. అందుకే మీరు ఆచరించునట్టి ప్రతి సత్కార్యం వెనుక సద్భావన ఉండాలని, ఏ పనిని కూడ ప్రదర్శనకారి తనం కోసం చేయకూడదని, సదుద్దేశంతో చేయాలని ఆదేశించడమైనది. దేవుని ప్రీతిని పొందాలనే సంకల్పాన్నే కల్గియుండాలి. సకల చరాచర జీవరాశులన్నింటికి దైవుడైన ఆ దేవుని ప్రీతినిపొందడం కోసంమే పని చేయాలి. అతడే ప్రాణులను సృష్టించాడు, ఆ ప్రాణులను అతడు అమితముగా ప్రేమించును. కావున ఈ విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. కావున నేడు మరియు ఈ మస్జిద్ నిర్మాణ సమయంలో, మస్జిద్ నిర్మాణం పూర్తి అయినా తరువాత కూడ ఇక్కడ ఉండే ప్రతి అహ్మదీయుడు మా సంకల్పాలన్నియు సద్భావనతోనే నిండియున్నాయి అని తమ ఆచరణల ద్వార గతంలో కంటే ఎక్కువగా వ్యక్తపర్చాలి. మస్జిద్ నిర్మాణం అయిన తరువాత మన ఇష్టానుసారంగా నడుచుకోవచ్చు అనే ఆలోచనను పొరపాటున కూడ రానివ్వద్దు. నిర్మాణం తరువాత ప్రేమానురాగాలు, సోదర భావాలు ఇంకా పెరుగునట్లుగా నడుచుకోవాలి. ఇన్షా అల్లాహ్ తాలా ఈ విషయాన్ని ఇక్కడి ప్రజలు గుర్తిస్తారు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: ఈ అంశాలన్నియు మన బోధనలో ఒక భాగమే. వీటిని ప్రతి అహ్మదీయుడు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. గత కొన్ని సంవత్సరాలుగా అనేక ప్రాంతలలో అహ్మదాయ్య మస్జిద్‌లను ప్రారంభించడం జరుగుతుంది. ఇప్పటి వరకు నేను పర్యటించిన ప్రతిచోట, అక్కడి ప్రాంతీయులు అహ్మదీయులు ప్రేమానురాగాలతో, స్నేహ్న పూర్వకముగా నడుచుకుంటున్నారని తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఇందుకు కారణం అహ్మదీయులు దేవుని ప్రీతిని పొందడానికి ప్రయత్నిస్తుంటారు. వారు అల్లాహ్ తాలా ప్రీతి కోసం తపించిపోతారు. కావున ప్రతి అహ్మదీయుడు ఈ లక్షణాన్ని గతంలో కంటే ఎక్కువగా చూపించాలి. మస్జిద్ నిర్మాణం తరువాత కూడ పరస్పరం ప్రేమానురాగాలతో కలిసి మెలసి ఉండాలి. ఇక్కడి ప్రాంతీయులతో కూడ అభిమానంతో మెలగాలి. ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి అయినతరువాత ఇక్కడికి నమాజ్ సల్పుటకు వచ్చేవారందరు ఒక ఆదర్శవంతులుగా నడుచుకొను భాగ్యాన్ని అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. ఇక్కడి ప్రజలలో ఉన్నటు వంటి అనుమానాలను, భయాందోళనలను దూరం చేయుభాగ్యమును కల్పించుగాకా!, గతంలో కన్న ఎక్కువగా స్నేహ్న పూర్వక వాతవరణం నెలకొనుగాకా!. ఆమీన్. కృతజ్ఞతలు.

నూరుల్ ఇస్లాం శాఖ:
అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.
టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131
సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఈ ప్రసంగం 7 గంటల 15 నిమిషాలకు ముగిసింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆ చేయించారు.

దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌కు శంకుస్థాపన చేయు ప్రదేశానికి చేరుకున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆలను పఠిస్తూ మొదటి ఇటుకను అమర్చినారు. ఆ తరువాత హుజూర్ గారి శ్రీమతి రెండవ ఇటుకను అమర్చినారు.

జమాఅత్ పదవి దారులు మరియు జమాఅత్ సభ్యులు కూడ ఒకరి తరువాత మరొకరు క్రమంగా ఒక్కొక్క ఇటుకను అమర్చు భాగ్యాన్ని పొందారు.

గౌ॥ అబ్దుల్లాహ్ వాగిస్ హోవుజ్ గారు అమీరే జమాఅత్ జర్మనీ మరియు ఫుల్డా ప్రథమ కౌన్సిలర్ మిష్టర్ స్టెఫన్ గ్రావెల్ గారు, అబ్దుల్ మాజిద్ తాహిర్ ఎడిష్నల్ వకీలుత్తబ్షీర్ లండన్, గౌ॥ హైదర్ అలీ జఫర్ గారు ముబల్లిఘ్ ఇంచార్జ్ జర్మనీ, గౌ॥ మునీర్ అహ్మద్ జావేద్ గారు ప్రైవేట్ సెక్రటరీ, గౌ॥ మునవ్వర్ హుస్సేన్ తౌర్ గారు రీజనల్ ముఅల్లిమ్, గౌ॥ జఫరుల్లాహ్ సలాం గారు రీజనల్ ముబల్లిఘ్ పరంపర, గౌ॥ చౌద్రీ ఇష్తికార్ అహ్మద్‌గారు సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ , గౌ॥హస్నాత్ అహ్మద్ గారు సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మద్, గౌ॥ అమ్తుల్ హయ్యి గారు సదర్ లజ్నా ఇమా అల్లాహ్, గౌ॥ ముహమ్మద్ ఇల్యాస్ మజూక గారు నేష్నల్ జనరల్ సెక్రటరి, గౌ॥ ముహమ్మద్ సయీద్ అహ్మద్ గారు రీజనల్ అమీర్, గౌ॥ మజీద్ అహ్మద్ డోగ్రూ గారు సదర్ జమాఅత్ ఫుల్డా, చౌద్రీ బదర్ అహ్మద్ గారు సెక్రటరి వఖ్ఫే జదీద్ ఫుల్డా, గౌ॥ ముఖ్తార్ ఏజాజ్ గారు సెక్రటరి వఖ్ఫే జదీద్ ఫుల్డా, గౌ॥ జావేద్ అహ్మద్ గుల్ గారు ఖాయిద్ మజ్లిస్ ఫుల్డా వెస్ట్, గౌ॥ నదీం అహ్మద్ గారు ఖాయిద్ మజ్లిస్ ఫుల్డా ఈస్ట్, గౌ॥ ఆసిఫా మహ్మూద్ సాహెబా, సదర్ లజ్నా ఫుల్డా ఈస్ట్, గౌ॥ బుష్రా డోగ్రూ సాహెబా సదర్ లజ్నా ఫుల్డా వెస్ట్, గౌ॥ బుష్రా ముబారక్ సాహెబా ఫుల్డా ఈస్ట్, గౌ॥ దావూద్ అహ్మద్ ఫుల్డా ఈస్ట్, గౌ॥ మస్వూద్ అహ్మద్ ఫుల్డా ఈస్ట్‌లు ఈ కార్యక్రమములో ఇటుకను అమర్చు భాగ్యాన్ని పొందారు.

వీరు గాకుండా అజీజ షుమాయిలా ఇఫ్తిఖార్ (వఖ్ఫే నౌ) మరియు అజీజం సజీల్ అహ్మద్ (వఖ్ఫేనౌ) లకు కూడ ఒక్కొక్క ఇటుకును అమర్చు భాగ్యము లభించినది.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆ చేయించారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అతిథుల కోసం ఏర్పాటు చేసిన ప్రాంగణంలోకి వచ్చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న అతిథులు, జమాఅత్ సభ్యులందరికి రిఫ్రెష్‌మెంట్ మరియు టీ వంటి ఏర్పాట్లను చేయడం జరిగింది.

(తదుపరి సంచికలో చదువుము)

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ పత్రిక, 16 ఆగష్టు 2013)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz